
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 04, మే 2023 | 16 పేజీలు




16లో...

## చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచాలి

కోదాడ రూరల్, మే 3 ప్రభాతవార్త

ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని రామాపురం బోర్డర్ చెక్‌పోస్టును ఆయన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

16లో...



### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం..

# పీఎం శ్రీ

2లో..

నడిగూడెం, ప్రభాతవార్త : 2022, సెప్టెంబర్ 7న కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా( పీఎం శ్రీ) పథకాన్ని ప్రవేశపెట్టింది. నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి 2023-24 విద్యా సంవత్సరం నుండి ఐదు సంవత్సరాలు దేశవ్యాప్తంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం కింద మౌలిక సౌకర్యాలను కల్పించడంతో పాటు దశల వారీగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని పీఎంశ్రీ పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద సూర్యాపేట జిల్లాలో 22 పాఠశాలలను ఎంపిక చేసి వివరాలను సేకరించారు.

**జిల్లాలో 22 పాఠశాలలు ఎంపిక**

**మౌలిక వసతుల కల్పనకు నిధులు**

**సమర్థవంతంగా పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు**



### నిర్వాసితుల సమస్యపై సీఎస్‌కు

# లేఖ రాస్తా..

భువనగిరి/యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 48వ రోజు యాదగిరిగుట్ట నుండి పాత గుట్ట, గొల్ల గుడిసెలు, దాతర్‌పల్లి, రాళ్ళ జనగాం, లప్పునాయక్‌తండ, భువనగిరి నియోజకవర్గం, బస్వాపురం గ్రామం వరకు పాదయాత్ర కొనసాగించారు. యాదగిరిగుట్టలో ఉదయం 7 గంటలకు కుటుంబసమేతంగా శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారిని

**-మీ పోరాటానికి అండగా ఉంటా.. అధైర్య పడొద్దు..**

**- నిర్వాసితులకు భట్టి భరోసా**

**-48వ రోజు పాదయాత్రలో భాగంగా లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న సీఎల్పీ నేత**

**-దాతర్‌పల్లి రచ్చబండలో మహిళలతో మాటామంతిని కొనసాగించిన భట్టి**

వివరాలు 2లో..



### యశస్వి పథకం ద్వారా

# ఉపకార వేతనం

ప్రభాతవార్త-నల్లగొండ

విద్యార్థుల ప్రతిభకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. వారి భవిష్యత్తుకు ఆర్థిక తోడ్పాటు అందించనుంది. వేసవి సెలవుల్లో తమ ప్రతిభకు విద్యార్థులు పదునుపెడితే ముందు తరగతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా చదువుకునే అవకాశం కలగనుంది. కేంద్ర ప్రభుత్వం గతేడాది ప్రవేశపెట్టిన 'యంగ్ అచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డు స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా(యశస్వి)' పథకం ద్వారా ఉపకార వేతనం అందించనుంది. సామాజిక న్యాయ



**విద్యార్థుల ప్రతిభకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు**

**8,9,10 తరగతుల విద్యార్థులకు అవకాశం**



16లో...

### ముంపు బాధితులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**




# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం పీఎం శ్రీ

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయి. విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యపడుతుందనే ఉద్దేశ్యంతో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. మన ఊరు - మన బడి పథకంతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కల్పించే చర్యలు కొనసాగుతున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో మౌళిక వసతులన్ని కల్పించి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మన ఊరు - మన బడి పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం కూడా విద్యారంగ అభివృద్ధికై విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ దృష్ట్యా ప్రధాన మంత్రి శ్రీ పథకానికి శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ పథకం అమలు కానుంది. 2022, సెప్టెంబర్ 7న కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా( పీఎం శ్రీ) పథకాన్ని ప్రవేశపెట్టింది. నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి 2023-24 విద్యా సంవత్సరం నుండి ఐదు సంవత్సరాలు దేశవ్యాప్తంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం కింద మౌళిక సౌకర్యాలను కల్పించడంతో పాటు దశల వారీగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని పీఎంశ్రీ పథకాన్ని అమలు చేస్తుంది. ఐదు సంవత్సరాల పాటు ఈ పథకాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. సంవత్సరానికి ఎంపిక చేసిన పాఠశాలలకు సౌకర్యాల కల్పన నిమిత్తం రూ. 46 లక్షలు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా మొదటి విడతగా 14597 పాఠశాలలను ఈ పథకం కింద ఎంపిక చేశారు. సూర్యాపేట జిల్లాలో 22 పాఠశాలలను ఎంపిక చేసి వివరాలను సేకరించారు. ప్రాథమిక పాఠశాల అమరవరం, ఉన్నత పాఠశాల నేరేడుచర్ల, మోడల్ స్కూల్ పెన్‌పహాడ్, ప్రాథమికోన్నత పాఠశాల భీక్యాతండా, మోడల్ స్కూల్ మఠంపల్లి, మోడల్ స్కూల్ ఆత్మకూరు(ఎస్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదాడ, అర్వపల్లి, చివ్వెంల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు నడిగూడెం, తుంగతుర్తి, ఇమామ్‌పేట, మోడల్ స్కూల్స్ గడ్డిపల్లి, మునగాల, తిరుమలగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు రామాపురం, సూర్యాపేట, చిలుకూరు, నూతనకల్, హుజూర్‌నగర్, ప్రాథమికోన్నత పాఠశాల కిష్టాపురం, ఎంపిపిఎస్ ఎస్సీ కాలనీ తొండ పాఠశాలలను పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ వివరాలను లాగిన్‌లో అప్‌లోడ్ చేశారు. పాఠశాలలకు కావాల్సిన సౌకర్యాల వివరాలను లాగిన్‌లో పొందుపరిచారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ప్రతి ఒక్కరూ పాఠశాలల వివరాలన్నీ అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పక్కా భవనాలు ఉన్న పాఠశాలలకు మాత్రమే ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంగా ఆధునిక పద్దతిలో భోదించేందుకు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పీఎంశ్రీ పథకం ఎంతగానో తోడ్పడనుంది. విద్యార్థుల భవిష్యత్‌కు గట్టి పునాధి వేసేందుకు వారి ప్రతిభకు పదును పెట్టేందుకు పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలల దశ దిశను మార్చడమే ఈ పథక ఉద్దేశ్యమంటున్నారు. మంజూరు చేసే నిధుల్లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. ఈ క్రమంలో పీఎం శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. డిజిటల్ తరగతులు, క్వార్టర్స్, ప్రయోగశాలలు, క్రీడా ప్రాంగణాలు, సోలార్ ఫ్యాన్స్, ఎల్‌ఈడి బల్బులు, తోటల పెంపకం, పర్యావరణ పరిరక్షణ తదితర మౌళిక సౌకర్యాలను కల్పించే దిశగా పీఎం శ్రీ కింద నిధులు మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ కల్పించనున్నారు. ఏది ఏమైనప్పటికీ రానున్న ఐదేళ్లలో ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌళిక సౌకర్యాలు ఒనగూరనున్నాయి.

డిజిటలైజేషన్ పాఠశాలలుగా రూపుదిద్దుకోనున్నాయి. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం కలగనుంది.

# నిర్వాసితుల సమస్యపై సీఎస్‌కు లేఖ రాస్తా..

(మొదటి పేజీ తరువాయి..)

దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఆశీర్వచనం పొందుకుని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేదమంత్రోచ్చారణ నడుమ స్వాగతం పలికి స్వామి వారి పూజా కైంకర్యాలు నిర్వహించారు. ఆ తరువాత కొండ కింద ఉన్న ఆటో కార్మికుల దీక్ష శిభిరాన్ని సందర్శించి వారు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొండపైకి ఆటోలను అనుమతిస్తామని, యాదగిరిగుట్ట పట్టణంలో సుమారు 300ల మంది ఆటో కార్మికులు కొండపైకి వాహనాలను అనుమతించకపోవడంతో 405 రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం విచాకరమన్నారు. దాతరుపల్లిలోని రచ్చబండ దగ్గర ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇల్లు, ఫింఛన్‌లు, ఇతర సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. తెలియని నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షల సహాయం, ఏకకాలంలో రెండు లక్షల రైతులకు రుణమాఫీ ఇస్తామని తెలిపారు. రాళ్ళజనగాం గ్రామం మీదుగా బస్వాపురం రిజర్వాయర్‌కు చేరుకున్నారు. 48 రోజులుగా దీక్ష చేస్తున్న లప్ప నాయక్ తండా గ్రామ ప్రజలను కలిసి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతుగా తెలిపారు. రిజర్వాయర్‌లు తనకున్న అరెకరం భూమి పోయిందని, తనకు నలుగురు ఆడబిడ్డలు ఉన్నారని, వారి పెళ్ళిళ్ళు ఎలా చేయాలని నిర్వాసితులు భారతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇద్దరు కుమార్తెలను పీజీ వరకు చదివించిన కొలువులు రావట్లేదని, ఉద్యోగాలు వచ్చే సమయంలో ప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో తమ పిల్ల భవిష్యత్తు అంధకారంగా మిగిలిందని కన్నీటి పర్యంతమవుతూ మీరే మమ్మల్ని ఆదుకోవాలంటూ వేడుకున్నారు. అదేవిధంగా తన ఐదెకరాల భూమి రిజర్వాయర్లు పోవడంతో తమకు ఎలాంటి దక్కు లేదని సత్తమ్మ మొరపెట్టకున్నది. తనకు ఇద్దరు ఆడబిడ్డలు ఉన్నారని, అందులో ఒక బిడ్డ దివ్యాంగురాలని, కూలి చేసి ఆమెను ఎట్ల సాదుకోవాలని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంకో బిడ్డ మొగుడు ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె కూడా వచ్చి తన ఇంటి మీద ఉందని, ఇప్పుడు తనకు ఎలాంటి ఆధారం లేకుండా వీళ్ళందరిని ఎట్లా సాకాలని కన్నీళ్ళు పెట్టుకుంది. మా భూముల ను బలవంతంగా గుంజుకునే బదులు ఇంత విషం ఇచ్చి చంపేస్తే ఈ ప్రభు త్వానికి మంచి ఉంటదని ఆక్రశాన్ని వెలగెక్కింది. నిర్వాసితుల ఆవేదనను విన్న తరువాత భట్టి విక్రమార్క భావోద్వేగానికి గురయ్యారు. సూపర్ రిజర్వాయర్లు తమ గ్రామం పూర్తిగా ముంపున గురవడంతో పాటు వ్యవ సాయ భూములు కోల్పోతున్నామని వీటికి ప్రభుత్వం నామమాత్ర పరిహా రం మాత్రమే ఇస్తున్నదని నిర్వాసితుడు రవికాంత్ భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. రిజర్వాయర్లు కోల్పోయే భూములకు నాలుగు విడతలుగా





నోటిఫికేషన్‌లు ఇచ్చి నాలుగు రకాలుగా పరిహారం డిక్లేర్ చేశామని, మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వడం లేదని వెల్లడించారు. 26 ఎకరాలకు ఐదు నెలల కింద అవార్డు ప్రకటించి ఇప్పటి వరకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడించారు. ఆర్‌ఎస్‌ఆర్ ప్యాకేజీలు ఇండ్ల నిర్మాణానికి రూ.12.61 లక్షలు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం రూ.7.61 లక్షల మాత్రమే ఇవ్వడానికి ముందుకు వస్తుందని, దీని వల్ల అమాయకులైన గిరిజనులం ఆగమై పోతామని, మమ్మల్ని మీరే ఆదుకో వాలని వేడుకున్నారు. నిర్వాసితుల సమస్యపై ఖచ్చి తంగా అసెంబ్లీలో లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తగిన న్యాయం చే సేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాం లో పార్లమెంట్‌లో తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే నిర్వాసితులకు పరిహా రం చెల్లించాల్సిన పాలకులు చట్టాన్ని ఉల్లంఘించడం నేరమే అన్నారు. నేరం చేసే పాలకులకు పాలించే అర్హత లేదని పేర్కొ న్నారు. బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యను త్వరగా పరిష్క రించా లని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తానని నిర్వాసితుల పోరా టానికి అండగా ఉంటానని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరి, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నగేష్, పీసీసీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నియోజకవర్గ పరిశీలకులు ప్రదీప్ కుమార్‌గౌడ్, ఎంపీపీ చీరశ్రీశైలం, నాయకులు కనుగు బాలరాజు పాల్గొన్నారు.

# చెక్ పోస్టులలో నిఘా పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా సరిహద్దులో ఇతర రాష్ట్రాల నుండి జిల్లా లోపలికి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా పెంచామని తెలిపారు. పోలీస్, రెవిన్యూ, వ్యవసాయ, మార్కెట్, వ్యవసాయశాఖ సిబ్బందితో 24 గంటలు నిఘా ఉంచామన్నారు. అన్ని చెక్‌పోస్టులలో ఇతర రాష్ట్రాల వే బిల్స్, వాహనాల పేపర్స్ తనిఖీలు చేసి ధాన్యం లోడ్‌తో ఉన్న వాహనాలను తిరిగి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్‌పోస్ రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం ప ండించిన రైతులు ఎక్కడా అధైర్యపడొద్దని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలుపుతూ ఇప్పటికే అన్ని కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లుల్లో దిగుమతి చేయించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఆర్డీవో కిషోర్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యపు రాశులను పరిశీలించిన కలెక్టర్ వెంకట్రావ్

మునగాల, మే 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని తాడ్వాయి పిఎసిఎస్ పరిధిలో ఏర్పాటు చేసిన ధన్యాం కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు ఆరబెట్టిన ధాన్యం రాశులను బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని తహసీల్దార్ జవహర్‌కు సూచించారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులు ధాన్యం తడవకుండా ధాన్యం రాశులపై పట్టాలు కప్పుకోవాలని, సత్వరమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టే విధంగా పలు చర్యలు తీసుకుని రైతుల ఇబ్బందులు తీర్చే భాద్యత రెవిన్యూ సిబ్బందిపై ఉందన్నారు. మిల్లుల వద్ద ఆలస్యంగా కాకుండా దిగుమతి జరిగేలా మిల్లు యాజమాన్యాలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# యశస్వి పథకం ద్వారా ఉపకార వేతనం

సాధికారిక మంత్రిత్వ శాఖ పరిధిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగస్టు 26లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

## యశస్వి ఉపకార వేతనానికి అర్హులు వీరే..

యశస్వి ఉపకార వేతనం పొందాలంటే ఎన్‌టిఎ ద్వారా నిర్వహించే ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి. కేంద్ర విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో నిర్వహించే యశస్వి ఆన్‌లైన్ ప్రవేశపరీక్ష రాసేందుకు విద్యార్థి భారతీయులై ఉండాలి. 8వ తరగతి పూర్తయి ఉండాలి. 9,10వ తరగతి పూర్తయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.5లక్షలకు మించకూడదు. గ్రామాల్లో నివసించే నిరుపేదలు, దిగువశ్రేణి కుటుంబాల విద్యార్థులకు ఇందులో ప్రాధాన్యం ఉంటుంది.

## నమోదు ఇలా...

ప్రతిభా పరీక్ష రాసేందుకు 'ఎన్‌టిఎ' వెబ్‌సైట్ పేరు, ఈమెయిల్ అడ్రస్, పుట్టిన తేదీ, పాస్‌వర్డ్‌తో ఖాతాను నమోదు చేసుకోవాలి. ఆతర్వాత దరఖాస్తుదారునికి అప్లికేషన్ నెంబర్ వస్తుంది. అదే వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబర్, పాస్‌వర్డ్‌తో లాగిన్ కావాలి. చదువు, గుర్తింపుకార్డు తదితర వివరాల డాక్యుమెంట్ల సాఫ్టుకాఫీలను అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రవేశపరీక్ష రాసే తేదీ, ఇతర వివరాలు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో తనికీ చేసుకోవాలి.

## మూడు గంటలపాటు పరీక్ష...

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశపరీక్ష మూడుగంటల పాటు ఉంటుంది. కేటాయించిన కేంద్రాల్లో విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఎలాంటి పరీక్ష రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో నిర్వహించే ప్రవేశపరీక్షలో గణితంలో 30 ప్రశ్నలకు 120 మార్కులు, సైన్స్‌లో 20 ప్రశ్నలకు 80మార్కులు, జనరల్ అవేర్‌నెస్‌లో 25 ప్రశ్నలకు 100మార్కులుగా కేటాయించారు.

## ఉపకార వేతనం అందుతుంది ఇలా..

ప్రవేశపరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకోవడానికి సరిపడా ఉపకార వేతనం లభిస్తుంది. ఎన్‌టిఎ పరీక్షలో ప్రతిభ చాటి అర్హత సాధించిన 9,10 తరగతి విద్యార్థులకు ఏటా రూ.75వేల చొప్పున ఉపకార వేతనం అందుతుంది. ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు రెండు సంవత్సరాలకు గాను ఏటా రూ.1.25లక్షల చొప్పున ఉపకార వేతనాన్ని ఒకేసారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకం కింద ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు అర్హత సాధించిన వెంటనే ఇదే వెబ్‌సైట్‌లో ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకోవాలి. బ్యాంకు ఖాతా వివరాలు, పాసు పుస్తకం ఫోటో కాపీని జత చేయాలి. విద్యార్థులు వారు చదివే పాఠశాల, కళాశాల వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి.

# దళిత బంధుపై విచారణ జరపాలి

**తొండ గ్రామంలో దళిత బంధు బాధితులకు న్యాయం జరగాలి**

**బాధితులకు అఖిలపక్ష నాయకులు అండగా ఉంటారు**



*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో దళిత బంధు బాధితులకు న్యాయం జరిగే వరకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు అండగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మెన్ కందుకూరి సోమన్న, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న, జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని తొండ గ్రామంలోని దళిత బంధు బాధిత కుటుంబాలను నేరుగా వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుమలగిరి మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి తొండ గ్రా వ ం దళిత బంధు లబ్దిదారులకు డైరీ ఫాం ఏర్పరచుకోని 12 మందాఇ లబ్దిదారులకు నాలుగు బర్లు ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల 40 వేలు మాత్రమే వచ్చాయని మిగత డబ్బులు రాకున్నా వచ్చినట్లుగా ఫోటోలు తీయించుకోని ఇప్పటి వరకు ఇవ్వగా పోగా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. లబ్దిదారులను స్థానిక నాయకులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఇట్టి విషయంపై స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకోని ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులచే న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల మరియు మున్సిపాల్టీలో దాదాపుగా వంద కోట్ల వరకు అవినీతి జరిగిందని వారందరిపై విచారణ జరిపించాలని వారు తెలిపారు. జిఎస్‌టిల పేరుతో ఒక్కొక్క యూనిట్ నుండి 3 నుండి 5 లక్షల వరకు తీసుకున్నారని కోటేషన్లు ఇచ్చిన సెంట్రింగ్, ట్రాక్టర్ షోరూం, కిరాణ, స్టీల్ షాపు, చెప్పుల షాపులపై పూర్తిస్థాయి విచారణ చేపట్లి లబ్దిదారులకు రావాల్సి మిగత మొత్తాన్ని ఇప్పించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని యెడల దళిత బంధు బాధితుల పక్షాన అఖిలపక్ష నాయకులు అండగా ఉంటారని వారు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టకపోతే అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దీనదయాళ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, సిపిఎం మండల నాయకులు కడెం లింగయ్య, సిపిఐ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, బిసి సంఘం నాయకులు గాదరబోయిన లింగయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సైదులు, ఎంఎస్‌పి జిల్లా కమిటీ నాయకులు శ్రీను, ముల్కపురి రాంబాబు, సునిల్, జమ్మిలాల్, హాఫీజ్, అబ్బాస్, శ్రీకాంత్, ఎక్బాల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*శాలిగౌరారం 03 ప్రభాతవార్త*



గ్రాడంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకారం సర్పంచ్ కందాల సమరంరెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని ఆకారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చి అమ్ముకోవాలని అన్నారు. దళారులను నమ్మి మోస పోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చంద్రకళ దశరథ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ లింగయ్య, మాజీ ఎంపిటిసి ఇందిరా సైదులు, భద్రయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*అర్వపల్లి 03 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజయందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్‌లు కోరారు. బుధవారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ పీరమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు ఓర్సు వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పొట్టేపాక సైదులు, కో ఆప్షన్ సభ్యులు హమీద్, డాక్టర్ మణిరత్నం, సిహెచ్‌ఓ చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్ అతూకూరి వేణు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

*శాలిగౌరారం 03 ప్రభాతవార్త*



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గత ఆరు రోజుల నుండి అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు తలపెట్టిన జెపిఎస్ మరియు ఓపిఎస్‌ల శాంతియుత నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి పంచా యతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని, కారుణ్య నియమాకాలు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి మీ డిమాండ్లు అమలయ్యే వరకు మీ పోరాటంలో భాగస్వాములు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కందాల సమరంరెడ్డి, అల్లి సైదులు, భూపతి అంజయ్య, నోముల జనార్ధన్, పెరుమాండ్ల నరేష్, వలిశెట్టి సైదులు, వడ్లకొండ పరమేష్, లొడంగి మహేష్, శేశరాజుపల్లి సునిత రామచంద్రు, కాంచాని నాగరాజు, గూని వెంకటయ్య, కడారి అంజయ్య, గుత్తా రవిందర్‌రెడ్డి, అన్నెబొయిన అనిల్, ఐతగోని శ్రవణ్, శిల్లంశెట్టి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

*అర్వపల్లి 03 ప్రభాతవార్త*



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక శాంతియుత సమ్మె బుధవారం ఆరవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో నవీన్‌రెడ్డి, నెహ్రునాయక్, రాజశేఖర్‌రెడ్డి, ఎన్.మూర్తి, జ్యోతి, లింగయ్య, మహాలక్ష్మి, ఫర్హాన, కావ్య, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకంపై విచారణ జరిపించాలి

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో జరిగిన దళిత బంధు అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి తిరిగి డబ్బులు ఇప్పించి అక్రమార్కులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య డిమాండ్ చేశారు. మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి 2300 మంది లబ్దిదారులను గుర్తించి పథకం అమలుకు శ్రీకారం చుట్టి అధికార పార్టీ మండలస్థాయి నాయకులు స్థానిక శాసన సభ్యుల ప్రమేయంతో సుమారుగా 75 నుండి 100 కోట్ల వరకు మోసం జరిగిందని దళిత బంధు పథకంపై విచారణ జరిపి లబ్దిదారులకు అందాల్సిన మొత్తాన్ని అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్కో యూనిట్‌కు 10 లక్షలు బదులు 6 లక్షల వరకే ముట్టజెప్పారని ఇట్టి విషయంపై అన్యాయానికి గురైన తొండ గ్రామ లబ్దిదారులు బహిరంగపరచడంతో మండల మొత్తం ఇదే తంతుగా ఉందన్నారు. లబ్దిదారుల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. లబ్దిదారుల అవకతవకలపై న్యాయ విచారణ జరిపించి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రవికుమార్, సాయిబాబా, యాదగిరి, దీనదయాల్, భూతం సాగర్, చిరంజీవి, కడియం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన గౌడ సంఘం నాయకులు

*తుంగతుర్తి 03 ప్రభాతవార్త*

తుంగతుర్తి మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌లో నీరా కేఫ్ ప్రారంభోత్సవానికి ఎక్సైజ్ శాఖ సిఐ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గౌడ కులస్తులందరూ కలిసి వాహనాల్లో బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు గోపగాని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే గౌడ భీమా కార్యక్రమాన్ని ప్రకటించి గీత కార్మికుడు ప్రమదావశాత్తు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద భీమా ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గత పాలకులు గీత కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు గీత కార్మికులంతా రుణపడి ఉంటామని గౌడ భీమా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. తరలివెళ్లిన వారిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి యాదగిరి, చిలువేరు లింగరాజు, బొల్లపల్లి అశోక్‌గౌడ్, తొనుకూరి అశోక్, మొగలగాని వంశీగౌడ్, తునికి నాగరాజు, గోపగాని వెంకన్నగౌడ్, తాడూరి సైదులుగౌడ్ తదితరులు ఉన్నారు.



## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి శంఖుస్థాపన

*అనంతగిరి, మే 3 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో గుట్టబండ కాలనీలో శ్రీ ముత్యాలమ్మ గుడి శంఖుస్థాపన కార్యక్రమానికి బుధ వారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ కొండపల్లి రాణి జాను పూజా కార్యక్రమాలు చేపట్టి శంఖు స్థాపనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరనాయిని వేదాంతరావు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేవళ్ల కృష్ణ, పరే మల్లయ్య, ముత్తయ్య, శ్రీను, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల దీక్షకు బిజెపి మద్దతు

*డిండి, మే 3 ప్రభాతవార్త*

డిండి మండలకేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష శిబిరానికి డిండి మండల బిజెపి నాయకులు వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈసంద ర్భంగా వారిని ఉద్దేశించి బిజెపి మండలపార్టీ అధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3సంవత్సరాలు పూర్తి ఐన కార్యదర్శులను క్రమబద్దీకరిస్తామని మాయ మాటలు చెప్పి పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేసి గత 4 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులతో గ్రామాలలో అనేక రకాల పనులను చేయించిందని విమర్శించారు. పల్లె ప్రకృతివనాలు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటికల నిర్వహణ, చెట్లను పెంచటం, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటం, ఉపాధిహామీ పనులు చేయించటం వంటి శక్తికి మించిన పనులు చేయిస్తూ అనేక రకాలుగా పని



వత్తిడికి గురిచేసిన అన్నింటిని తట్టుకొని విధులు నిర్వహించినా ఇప్పటివరకు 4 సంవత్సరాలు నిండిన వారిని కూడా క్రమబద్ధికరించకుండా ఇప్పుడు కాలయాపన చేస్తూ వారికి ఎలాంటి హామీ ఇవ్వకుండా మోసం చేస్తుందని దుయ్య బట్టారు. పంచాయతీ కార్యదర్శుల విశేషకృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వం అనేక జాతీయస్థాయి అవార్డులను అందుకుందని విమర్శించారు. పంచాయతీ రాజ్ విభాగంలో అత్యధిక జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నామని గొప్పలు చెప్పుకొనే రాష్ట్ర ప్రభుత్వం అందుకు రాత్రి పగలు కష్టపడి పనిచేసిన పంచాయతీ కార్య దర్శుల సేవలు గుర్తించ కుండా వారిని రోడ్లమీదికి వచ్చే పరిస్థితి ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆరోపించారు. ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం వారియొక్క న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని, లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమిస్తామన్నారు.

ఇందుకు తెలంగాణ ప్రభు త్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండలపార్టీ ఉపాధ్యక్షులు కుంభం రామకృష్ణ, బిజెపి పట్టణశాఖ అధ్యక్షులు గాయాల రాఘవేందర్, బిజెవైఎం మండలశాఖ అధ్యక్షులు మేళ్ల సాయికుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మట్టపల్లి లక్ష్మినరసింహుని తిరు కళ్యాణ మహోత్సవాలు

*మఠంపల్లి మే 3 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాలు బుధవారం సాయంత్రం కన్నుల పండువగా ప్రారంబ మయ్యాయి. అర్చకులు ఉత్సవాలను శాస్రోక్తంగా ప్రారంభించారు. 7గంటలకు ఆలయంలో విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, ఆచార్యాది రుత్వి గ్వరణం, రక్షాబంధనం, అఖండ దీపారాధనము, మృత్యంగ్రహణం, అంకురా రోపణం, ధ్వజారోహణము, నవకుంబారోహణము, అగ్ని ప్రతిష్టానము తదితర కార్యక్రమాలతో ఉత్సవాలను యాజ్ఞీక నిర్వాహకులు శ్రీమాన్ బొర్రా వాసుదేవాచార్యులు సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్ట





పల్లిరావు మాట్లాడుతూ గురువారం రాత్రి 12 గంటలకు స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం జరగనున్న సందర్భంగా రానున్న వేలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తరించాలని వారు కోరారు.

# తిరు కళ్యాణ ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

*మఠంపల్లి మే 3 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి తిరుకళ్యాణ ఉత్సవాల సందర్భంగా రానున్న వేలాది మంది భక్తులకు ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి తదితర అంశాలపై నూతనంగా ప్రమాణ స్వీకారం చేసినఆలయ పాలకమండలి సభ్యులు బుధవారం దేవాలయ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆడవారికి డ్రస్సింగ్‌రూంల ఏర్పాటు, గుడి పరిసర ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు, పూలడెకరేషన్ ఏర్పాటు, దేవాలయ పరి సరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు తగు ఏర్పాట్లు, దేవాలయానికి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు క్యూలైన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఉత్సవాలను ఘనంగా నిర్వ హించాలని, అందరు కలిసికట్టుగా పనిచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, పాలక మండలి సభ్యులు కుమ్మరికుంట్ల వెంకట నారాయణ, కంబాల రామయ్య, శీతిరాజు ఫణికుమార్, గుండా కొండల్‌రెడ్డి, చల్లా ప్రకాశ్, కండె వెంకటేశ్వర్లు, మన్నెం శేషిరెడ్డి, కామేశ్వరమ్మ, బాణోతుఅలీ, చల్లా రామకృష్ణ, పాశం శ్రీనివాసరెడ్డి, గోలిశ్రీనివాస్, పులిపాటి నర్సింహ, తూమాటి శ్రీనివాసాచార్యులుతదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మినరసింహస్వామి ఆలయపాలక మండలి సభ్యులకు ఘన సన్మానం

*మఠంపల్లి మే 3 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని బుధవారం ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్ దంపతులు ఘనంగా శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైనమట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందని నిత్యం వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తారని అటువంటి గొప్ప దేవాలయానికి పాలక మండలి సభ్యులుగా ఎన్నికైన నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కుమ్మరికుంట్ల లక్ష్మి వెంకట నారాయణ, కండె వెంకటేశ్వర్లు, మన్నెం శేషిరెడ్డి, గోలి శ్రీనివాస్, కామేశ్వరమ్మ, రవీందర్‌నాయక్, భక్షానాయక్‌తదితరులున్నారు.

# ద్వజ స్తంభానికి ఘనంగా జలాభిషేకం

*పెన్‌పహాడ్, మే 3, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో నాబిశిల, శ్రీ ఆజయాంజనేయ స్వామి, ద్వజ స్తంబం, శ్రీ గణపతి ఒంటె వాహన ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా బుదవారం ద్వజస్తంబానికి గ్రామ సర్పంచ్ పారెడ్డి సీతారాంరెడ్డి ఆద్వర్యంలో వేద పండితులు వారణాసి బాస్కర్ శర్మ పూజలు నిర్వహించగా మహిళలు ఘనంగా జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు ప్రతి ఇంటి నుండి బిందెలతో నీటిని తీసుకొచ్చి బారి ఎత్తున జలాభిషేకం చేశారు. గ్రామంలో పొలిమేరలో బలి అర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు జరగబోయే విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో గ్రామ ప్రజలందిరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నల్లబోలు లింగారెడ్డి, సైదులు, సురేష్‌రెడ్డి, నాగరాజు, సంతు, గోపిరెడ్డి, కీర్తి ఎలవంచి, మురళి తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసు నమోదు

*త్రిపురారం,3మే,ప్రభాతవార్త:*

మండల కేందంలోని డాబాలో మంగళవారం రాత్రి ఇరువురి వ్యక్తుల మద్య జరిగిన ఘర్షణలో కత్తితో దాడికి పాల్పడిన వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుండు శోభన్‌బాబు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పచ్చ రాకేష్, గోపు మహేష్ రెడ్డిలు డాబాలు తినేటప్పుడు మాటామాటా పెరిగి పరస్పరం దూషించుకోవడం జరిగిందని, కోపోద్రిక్తుడైన ఆయన తన ఇంటికి వెళ్లికూరగాయలు కోసే కత్తితో పచ్చ రాకేష్ ఇంటికి వెళ్లి అతని గురించి తండ్రి వెంకటేశ్వర్లును నిలదీశాడని, రాకేష్ అందుబాటులో లేకపోవడంతో వెంకటేశ్వర్లుపై కత్తితో దాడికి పాల్పడగా గాయపడినట్లు తెలిపారు. పచ్చ రాకేష్ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కళ్యాణ కానుక అందజేయడం అభినందనీయం

## ..మాజి ఎమ్మెల్యే బాలునాయక్

*దేవరకొండ,3మే,ప్రభాతవార్త:*

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 2 సంవత్సరాలుగా



స్థానిక మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ గ్రామంలో తన సొంతంగా ఆడబిడ్డ వివాహ సమయంలో అందించే రామన్న కళ్యాణ కానుక 2016రూపాయలను అందజేయడం అభినందనీయం అని దేవరకొండ మాజి ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. బుధవారం మైనంపల్లి గ్రామ బ్రిడ్జితండాలో జరిగిన వడిత్య బొడ్డు నాయక్, సక్రి ల కుమార్తె లక్ష్మి, రాహుల్ వివాహానికి హాజరై కళ్యాణ కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి సర్పంచ్ దిప్లనాయక్, కాట్రవత్ తండా సర్పంచ్ రాంలాల్, శకృతండా సర్పంచ్ ముత్యాలి సీత్యా నాయక్, మైనంపల్లి ఉప సర్పంచ్ వెంకట్, మర్రిచెట్టుతండా ఉపసర్పంచ్ రవి నాయక్, మైనంపల్లి మాజి సర్పంచ్ కొర్ర పాండునాయక్, కాంగ్రెస్ నాయకులు అలానాయక్, గుండియా నాయక్, మకట్‌లాల్ ,చందు, రవి, రాజు, మల్లేష్, కిరణ్, శివ, దేశ్య, నాణ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్టంలో సీఎం కేసీఆర్ కులవృత్తులకు సమ ప్రాధాన్యం: జెల్లీ నర్సింహులు

*ఆలేరు, మే 3, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కులవృత్తులకు సమప్రధాన్యత ఇస్తుందని జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో గౌడ సంఘం ఫంక్షన్ హాల్‌లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొల్ల కురుముల గొర్రెల పెంపక పెంపకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గొల్ల కురుములకు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టారని 2017లో 11 వేల కోట్లతో పథకం అమలు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో ఉపాది లేక కుల వృత్తులకు ఆదరించిందని రాష్ట్ర ప్రబుత్వం 75శాతం గొర్రెల పథకంలో అమలు చేస్తుందని అన్నారు. పశు వైద్యులు మందెలచైతన్య మాట్లాడుతూ రెండో విడత ఆలేరు మండలంలో 1542 లబ్దిదారులు ఉన్నారని 14 గ్రామాల్లో త్వరలో గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. సారాజిపేట డాక్టర్ నవీన్ రెడ్డి, గొర్రెల యూనిట్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ డాక్టర్ గిరి, గొర్రెల సంఘం అద్యక్షులు ఎల్లారి, కొల్లూరు చంద్రయ్య, మంతపురి సర్పంచి లావణ్య, కడకంచి బీరయ్య, వస్పరి రవి, నంద గంగేస్, పేరపు సత్తయ్య, కుళ్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసన

*నడిగూడెం, మే 3 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమె మ్మ బుధవార ం 6వ రోజుకు చేరింది. స్థానికంగా కార్యదర్శులు వర్షంలో నిరసన తెలిపారు. గుండ్రంగా కూర్చుని ముగ్గులు వేశారు. ఆరు రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరణ విషయమైఐ స్పందించకపోవడం శోచనీయమంటున్నారు. నిర్లక్ష్యం చేయకుండా తమ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సిహెచ్. అనిల్‌కుమార్, సతీష్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి మకర తోరణం బహుకరణ

*నడిగూడెం, మే 3 ప్రభాతవార్త*



మండలంలోని రత్నవరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా దాత ముందుకు వచ్చి బుధవారం పంచలోహాలతో తయారు చేసిన మకర తోరణం, గొడుగు బహుకరించారు. కోదాడకు చెందిన శ్రీరాఘవేంద్రస్వామి జ్యూయలరీస్ నిరా వ్వాహకులు, కోదాడ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, శ్రీలత దంపతులు రూ. 50 వేలు విలువ చేసే మకర తోరణాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను సన్మానించారు. ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను తిలకించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు. తీర్ధ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ధర్మకర్తలు లలితారెడ్డి, సర్పంచ్ పగడాల పద్మప్రభాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు సోమ శ్రీనివాసరావు, వినయ్‌వర్ధన్, పోలంపల్లి రాజు, కాసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన

*నడిగూడెం, మే 3 ప్రభాతవార్త*



మండలంలోని బృందావనపురం గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులను బుధవారం మండల పరిషత్ సూపరి ంటెండెంట్ సయ్యద్ ఇమామ్ పరిశీలించారు. కూలీల హాజరు శాతం, పనులు ఎలా జరుగుతున్నాయి తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. వేత నాల చెల్లింపులపై కూలీలతో మాట్లాడారు. నియమ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు టిపిటిఎఫ్ మద్దతు

*అనంతగిరి, మే 3 ప్రభాతవార్త*



సర్వీస్ క్రమబద్ధీరించాలని కోరుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత ఆరు రోజులుగా చేపడుతున్న శాంతియుత నిరవధిక సమ్మెకు బుధవారం టిపిటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు కోటయ్య, రామనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు సైదులు, మండల అధ్యక్షుడు విజయ్‌లు మాట్లాడుతూ జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, శ్రీనివాసరెడ్డి, వీరప్రభాకర్, బి. వెంకటేష్, సతీష్, గోపి, శ్రీకాంత్, త్రివేణి, సునీత, రజిత, శ్రీనివాస్, అజ్మత్‌అలీ, స్వాతిశ్రీ, అక్షయ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాలు

*మునగాల, మే 3 ప్రభాతవార్త*



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో బుధవారం మేడే వారోత్సవాల సందర్భంగా సిపిఎం గ్రామశాఖ, సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎస్‌కె సైదా సంఘ జెండా ఎగురవేశారు. కారి ్మకులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన వెంకన్న, వెంపటి వీరబ్రహ్మం, ఎస్‌కె ఖాజాభీ, భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, సిఐటియు నాయుకలు ఎస్‌కె నభీసాహెబ్, హమాలీ సంఘం నాయకులు ఎస్‌కె నాగుల్‌మీరా, ఉపాధ్యక్షులు అమరగాని వీరబాబు, వెంపటి బుచ్చాలు, రైతు సంఘం గ్రామ నాయకులు భూత మోహన్‌బాబు, నీలారపు కొమురయ్య, మాజీ శాఖ కార్యదర్శి సీమ శ్రీనివాస్, పార్టీ సభ్యులు, మహిళా సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

*మునగాల, మే 3 ప్రభాతవార్త*

ఈ నెల 7న హైద్రాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన విద్యార్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కత్తి వీరన్న పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా చితికిపోయిన తెలంగాణ ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలకు భరోసా ఇవ్వడానికి బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతి తెలంగాణకు విచ్చేస్తున్నారన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు మే 7వ తేదీన హైద్రాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్ నందు బిఎస్పీ ఆధ ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభకు నియోజకవర్గంలోని బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలి

*మునగాల, మే 3 ప్రభాతవార్త*



జాతీయ ఉపాధి హామీ పథక కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా రోజుకు వేతనం రూ. 600 ఇవ్వాలన్నారు. కూలీలకు బ్యాంకుల ద్వారా కాకుండా పోస్టాఫీస్‌ల ద్వారా కూలీ డబ్బులు ఇవ్వాలని, కూలీలు పనిచేసే ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్‌లు ఇవ్వాలని, పనిముట్లు ఇవా ్వలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ప్రమీల, సరిత, సర్దార్, మహేష్, గంగ, వెంకటయ్య, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీవో

*మునగాల, మే 3 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ నర్సరీని బుధవారం జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలోని చెట్లను, రికార్డులను పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం పట్ల అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. రానున్న హరితహారం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని, వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో హరితహారం లక్ష్యం మేరకు మొక్కలను సిద్ధం చేయాలని, ఎ ండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట గ్రామపంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## తడిసిన ధాన్యంతో కంటతడి పెడుతున్న రైతులు

*మునగాల, మే 3 ప్రభాతవార్త*

అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోవడంతో రైతులు కంటతడి పెడుతున్న



సంఘటన మండల పరిధిలోని నర్సింహులగూడెంలో నెలకొంది. వివరాల్లోకి వెళితే గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించేందుకు రైతులు తమ పంటను ఆరబెట్టుకున్నారు. అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా లారీలు కేంద్రాల్లోకి రాకపోవడంలో ఎగుమతులు నిలిచాయి. ధాన్యం ఆరబోసిన నేపధ్యంలో రాశులుగా పోసి పట్టాలు కప్పినప్పటికీ ధన్యాం కొనుగోలు కేంద్రం లోతట్టు ప్రా ంతంలో ఏర్పాటు చేయడంతో భారీ వర్షం కారణంగా ధాన్యం రాశుల చుట్టూ వర్షపు నీరు చేరి మధ్యలో ధాన్యం రాశులు దర్శనమిస్తున్నాయి. దీంతో రైతులు లబోదిమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప ండించిన పంట నీటిపాలవగా పెట్టుబడులు అధికమై తీవ్రంగా నష్టపోయినట్లు వాపోతున్నారు. నిర్వాహకులు వెంటనే ధాన్యం కాంటాలు వేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## సమ్మర్ క్యాంపు ప్రారంభం

*నడిగూడెం, మే 3 ప్రభాతవార్త*

జిల్లా స్పోర్ట్స్ అధారిటీ ఆధ్వర్య ంలో మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం అథ్లెటిక్స్ సమ్మర్ క్యాంపును ఎస్‌ఐ ఎం. ఏడుకొండలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపులను క్రీడాకారులు ఉపయోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాలను ప్రదర్శించాలంటే సమ్మర్ క్యాంపులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సైదులు, ప్రకాష్, పల్లపు నాగేశ్వరరావు, హరీష్, వీరేష్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

చిట్యాల రూరల్, మే 3 (ప్రభాతవార్త



చిట్యాల మండలం ఎలికట్టె గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ చుక్క నర్సింహ-సువర్ణ దంపతుల కుమార్తె బీఎస్పీ మండల అధ్యక్షురాలు చుక్క పూజిత, వెలిమినేడు గ్రామానికి చెందిన ముప్పిడి లింగయ్య కుమారుడు పరశురాముల వివాహం బుధవారం శివం గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్‌చౌహాన్, రాష్ట్ర కార్యదర్శి నర్ర నిర్మల, జిల్లా ఇంచార్జి ఆదిమళ్ల గోవర్ధన్, జిల్లా అధ్యక్షుడు పూదరి సైదులు, జిల్లా ఈసీ సభ్యులు గ్యార మల్లయ్య, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, మహిళా కన్వీనర్ మర్రి శోభ, ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహ యాదవ్, నార్కెట్‌పల్లి, రామన్నపేట, కేతేపల్లి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతికుమార్, మేడి సంతోష్, ఎడ్ల విజయ్, నాయకులు గ్యార శేఖర్, మేడి రాజు, మునుగోటి సత్తయ్య, గుని రాజు, నకిరేకంటి నర్సింహ, నకిరేకంటి సతీష్, గట్టు రమేష్, అవిరెండి పరశురాములు, జిట్ట నరసింహరాజు, గాదె ఎల్లేష్, జిట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి మృతికి సీపీఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, మే 3 (ప్రభాతవార్త



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన స్మారక స్థూపాన్ని ఆ పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్‌తో కలిసి ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గడ్డం దశరథరెడ్డి, నెల్లికంటి నర్సింహ, నాతి వెంకటరామయ్య, సుర్కంటి రాంరెడ్డి, ఆరూరి శంభయ్య, దేశబోయిన లింగస్వామి, గడ్డం సత్తిరెడ్డి, మామిడి రాములు, గడ్డం చంద్రారెడ్డి, బొంగు స్వామి, బొంతల నర్సిరెడ్డి, చిర్రగోని లింగయ్య, ఆరూరి ఊషయ్య, బొంతల సాయి, ప్రసాద్‌రెడ్డి, మంకాల యాదయ్య, అరుణ్, అజిత్ తదితరులు ఉన్నారు.

## నాగరాజు మృతికి మాజీ ఎంపి బూర నివాళి

చిట్యాల రూరల్, మే 3 (ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అంతటి వెంకటేష్‌గౌడ్ సోదరుడు అంతటి నాగరాజుగౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ గ్రామంలోని మృతుని నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ వెంకటేష్‌గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, నాయకులు పాపయ్య, ఐతగోని యాదయ్య, మాస శ్రీనివాస్, గంజి గోవర్ధన్, ఉప్పుగుల నాగరాజుగౌడ్, బొడిగె అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బహుజన రాజ్యస్థాపనే లక్ష్యం

చిట్యాల రూరల్, మే 3 (ప్రభాతవార్త



తెలంగాణలో బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 7న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభ గోడప్రతులను ఆయన బుధవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని, ప్రజలకు భరోసా ఇవ్వడానికి తెలంగాణ భరోసా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర కార్యదర్శి నర్ర నిర్మల, జిల్లా ఇంచార్జి ఆదిమళ్ల గోవర్ధన్, జిల్లా అధ్యక్షుడు పూదరి సైదులు, జిల్లా ఈసీ సభ్యులు గ్యార మల్లయ్య, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, మహిళా కన్వీనర్ మర్రి శోభ, ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహ యాదవ్, నార్కెట్‌పల్లి, రామన్నపేట, కేతేపల్లి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతికుమార్, మేడి సంతోష్, ఎడ్ల విజయ్, నాయకులు గ్యార శేఖర్, మేడి రాజు, మునుగోటి సత్తయ్య, గుని రాజు, నకిరేకంటి నర్సింహ, నకిరేకంటి సతీష్, గట్టు రమేష్, అవిరెండి పరశురాములు, జిట్ట నరసింహరాజు, గాదె ఎల్లేష్, జిట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షలు

చిట్యాల, మే 3 (ప్రభాతవార్త

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన



దీక్షలు బుధవారం ఆరవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయ సమీపంలో మహనీయులు మహాత్మ జ్యోతిరావ్ పూలే, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు సంవత్సరం గడిచినా ఉద్యోగాలను క్రమబద్ధీకరించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గీతన్నకు భీమా పథకం పట్ల హర్షం

చిట్యాల, మే 3 (ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మిక కుటుంబాలకు భరోసాను కల్పించేందుకు గీతన్నకు భీమా పథకాన్ని త్వరలో ప్రారంభించాలని నిర్ణయించడం పట్ల తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు గీత వృత్తిలో భాగంగా తాటిచెట్టుపై నుండి పడి మరణిస్తే ఆ గీత కార్మికునికి రూ. 5 లక్షల నుండి రైతుబంధు పథకం లాగా గీత కార్మికుని కుటుంబంలో ఒకరి ఖాతాలో నేరుగా నగదు జమ అయ్యేలా పథకం రూపొందించడం పట్ల



తెలంగాణ గీత కార్మికులు కుటుంబాలు, గౌడ కులస్తులు సీఎం కెసిఆర్, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిలకు ఋణపడి ఉంటారని ఆయన అన్నారు.

## పేద ప్రజలు ఉన్నంత కాలం ఎర్ర జెండా ఉంటుంది

చిట్యాల, మే 3 (ప్రభాతవార్త



కార్మిక వర్గ చైతన్యానికి, ఐక్యతకు ప్రతి రూపమే మేడే దినోత్సవమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం, వెంకటాపురం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన మేడే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు ఉన్నంత కాలం ఎర్ర జెండా ఉంటుందని, ఎర్ర జెండా పేదల పక్షపాతి అని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సీపీఎం జెండాలను జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, సిఐటియు జెండాను నారబోయిన శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు మాదగోని వెంకన్న, చొప్పరి లింగయ్య, బొబ్బిలి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శేఖర్‌రెడ్డి, అవిశెట్టి పెద్ద నర్సింహ, పోతులూరి రుద్రవరం మహేష్‌లు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

చిట్యాల, మే 3 (ప్రభాతవార్త

నాణ్యతా ప్రమాణాలు పాటించకు ండా సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బిల్లులు నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ఇటీవల వేసిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం సిపిఎం మ ండల బృందం పరిశీలించింది. ఇసుకతో కాకుండా కంకరపొడితే కలిపి సిమెంట్ రోడ్లు వేశారన్నారు. రోడ్ల నిర్మాణం పనులు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండా జరగడం వలన సరైన క్యూరింగ్ కూడా జరగకపోవడం వలన ఎగుడుదిగుడుగా వేశారన్నారు. అప్పుడు రోడ్డు పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఈ పనులను ఉన్నతాధికారులు పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా జరిగిన ఈ పనుల ఎంబి రికార్డులను నిలిపి ప్రభుత్వ, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ నాయకులు చొప్పరి లింగయ్య, పాలమాకుల అర్జున్, పోతులూరి, వెంకటాచారి, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టులలో నిఘా పెంచాలి

### ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

సూర్యాపేట, మే 3, (ప్రభాతవార్త:

ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. మంగళవారం కోదాడలోని రామాపురం బోర్డర్ చెక్ పోస్టును జిల్లా ఎస్పి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ఇతర రాష్ట్రాల నుండి జిల్లా లోపలికి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా పెంచామని తెలిపారు. అన్ని చెక్ పోస్టులలో ఇతర రాష్ట్ర వాహనాల వే బిల్స్, వాహనాల పేపర్స్ తనిఖీలు చేసి ధాన్యం లోడ్‌తో ఉన్న వాహనాలు తిరిగి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్ పోస్ట్ రిజిస్టర్లు కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం పండించిన రైతులు ఎక్కడ కూడా అధైర్య పడొద్దని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలుపుతూ ఇప్పటికే అన్ని కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులతో దిగుమతి చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# మిల్లులపై దాడి కేసులో నలుగురి రిమాండ్

**వేములపల్లి మే 3 ప్రభాతవార్త**

బందుకు సహకరించడం లేదని రైసు మిల్లులపై దాడిచేసి విధ్వంసం సృష్టించిన నలుగురిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీను బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామం సమీపంలో సూర్య రైసుమిల్లు డ్రైవర్ కోలశేఖర్ ప్రమాదవశాత్తూ మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మిల్లు యాజమాన్యం ఆదుకోవాలని కోరుతూ గత నెల 24న మిల్లులు బందుకు పిలుపునిచ్చారు. దీంతో అదేరోజు వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామ పరిధిలోగల మహాతేజ, మహర్షి మిల్లుల్లో బంధుకు సహకరించకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న యూనియన్ నాయకులు కొంతమంది అల్లరిమూకలతో కలిసి అక్కడికి



చేరుకున్నారు. మిల్లుల యాజమాన్యంతో మాట్లాడుతున్న క్రమంలో కోపోద్రిక్తులైన కొందరు అల్లరిమూకలు కర్రలు, రాడ్లతో మిల్లులోని గ్లాసులను కరెంటు ప్యానెల్ బోర్డులను ఇతర సామాగ్రిని ధ్వంసం చేశారన్నారు. దీంతో మహాతేజ రైస్‌మిల్ యజమాని బండారు కుశలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసును దర్యాప్తు చేస్తున్నామన్నారు. దర్యాప్తులో భాగంగా సిసి పుటేజీని పరిశీలించి మిల్లులపై దాడిచేసిన మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామానికి చెందిన కొండేటి చరణ్, గువ్వల లోకేష్, గొల్ల సుమన్, మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఇరుగు వెంకన్నలను గుర్తించి వారిపై కేసు నమోదుచేసి బుధవారం రిమాండ్‌కు తరలించామని మరి కొంతమందిని గుర్తించాల్సి ఉందని త్వరలో నిందితులను సైతం పట్టుకుని రిమాండ్‌కి తరలిస్తామన్నారు. అదేవిధంగా ఎవరైనా అల్లరిమూకలు గుంపులుగా ఏర్పడి చట్టవ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడినట్లయితే చట్టపరంగా కేసులు నమోదుచేసి కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**కొండమల్లేపల్లి, మే 3 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ జనసమితి పార్టీ సమావేశంలో ఆపార్టీ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణకంటి కిరణ్ మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శి నోటిఫికేషన్ నెం.2560/సిపిఆర్ ప్రకారం 2019 ఏప్రిల్ 11వ తేదీన మూడు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ నిబంధనలతో పంచాయితీరాజ్ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబ 26విడుదల చేస్తూ పంచాయితీ రాజ్ కార్యదర్శుల మూడు సంవత్సరాల ప్రొబిషనరీ పీరియడ్ కాలాన్ని నాలుగు సంవత్సరాలకు పెంచింది. అయినప్పటికీ పంచాయితీరాజ్ కార్యదర్శులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని 11 ఏప్రిల్ 2023 నాటికి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయినప్పటికీ రాష్ట్ర



ప్రభుత్వం ప్రొబేషనరీ పీరియడ్ డిక్లరేషన్ చేయకుండా నిమ్మకునీరెత్తినట్లు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో 71 ఉత్తమ గ్రామాల అవార్డులు రావడంలో ముఖ్యభూమిక పోషించిన పంచాయితీరాజ్ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యుల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి విధుల్లో చేరిన తొలిరోజు నుంచి సర్వీస్‌ను పరిగణనలోకి తీసు కోవాలి. గత 42 నెలల్లో విధినిర్వహణలో మరణించిన పంచాయితీరాజ్ కార్యదర్శులకు 50లక్షలు, క్షతగాత్రులయిన వారికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల కేడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సతీష్, శివ, ఉదయ్, ఇద్దయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్యపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**రాజాపేట ప్రభాతవార్త:**



ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్యపై యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య చేసిన ఆరోపణలు ఇంజ నరేష్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో జరుగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జనం భారీగా తరలివచ్చి హారతులు పడుతుండడంతో ప్రతి సభ సక్సెస్ కావడంతో ఓర్వలేక వెంకటయ్య మాట్లాడుతున్నారని ఇంజ నరేష్ అన్నారు. కావాలనే ఎమ్మెల్యే బీసీలను అవమాన పరుస్తున్నారని అన్నారు. మొన్న వంగపల్లి సర్పంచ్‌ను అవామానాపరంగా మాట్లాడారని, ఇప్పుడు మంచితనానికి మారుపేరైన యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలంని అంగుటి అని అవమానించడం బీఆర్ఎస్ పార్టీ తప్పుడు విధానం అని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన ఎంపీపీని అవమానపరచడం సిగ్గుచేటన్నారు. బీర్ల ఐలయ్య రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రూ.నాలుగు సంపాదించి అందులో రూ.రెండు ప్రజలకి ఖర్చు పెడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేకి ఆస్తులు ఎలా వచ్చినాయని యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామంలో ఫామ్ హౌస్ ఏలా నిర్మించుకుంటున్నారని అన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ గురించి బీర్ల ఐలయ్య గురించి మాట్లాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గనికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దీక్షకు అధికార పార్టీ మద్దతు

**రాజాపేట ప్రభాతవార్త:**

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె 6వ రోజు బుధవారం రాజాపేటలో కొనసాగిస్తుండగా దీక్ష శిబిరాన్ని బేగంపేట్ సర్పంచ్ పంబ కరుణాకర్, లక్ష్మక్కపల్లి సర్పంచ్ ఇంజ లక్ష్మి, దూది వెంకటాపురం సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి, రఘునాథ్‌పురం సర్పంచ్ గాడిపల్లి శ్రావణ్, లక్ష్మక్కపల్లి ఉపసర్పంచ్ పుప్పాల సిద్దులు, వెంకటాపురం ఉపసర్పంచ్ కొలనుపాక రాజు, బేగంపేట్ వార్డు సభ్యులు మూల రాములు, బిఆర్ఎస్ నాయకులు ఇంజా లక్ష్మయ్య, బీజేపీ నాయకులు, రామ్ చంద్రు సందర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియజేసి, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేసి, నాలుగు సంవత్సరాలు వారు పనిచేసిన కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించాలని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. బేగంపేట సర్పంచ్ పంబ కర్ణాకర్ రూ.1500, దూది వెంకటాపురం సర్పంచ్ వసుపరి ధనలక్ష్మి రూ.5వేలు, లక్ష్మాక్కపల్లి సర్పంచ్ ఇంజ లక్ష్మి రూ.1000, దూది వెంకటాపురం ఉపసర్పంచ్ కొలనుపాక రాజు రూ.2వేలు, లక్ష్మక్కపల్లి ఉపసర్పంచ్ పుప్పాల సిద్ధులు రూ.2500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.




## వైభవంగా అడిషనల్ ఎస్పీ తిరుపతన్న కుమార్తె వివాహం

**భువనగిరి ప్రభతవార్త:**



అడిషనల్ ఎస్పీ మేకల తిరుపతన్న కుమార్తె చిరంజీవి వేద సుమిత, నందకిషోర్ల వివాహ మహోత్సవం బుధవారం హైదరాబాదు నగరంలోని హస్తినాపురం జిఎస్ఆర్ కన్వెన్షన్‌లో రంగ రంగ వైభవంగా జరిగింది. ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ టిఎస్ క్యాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కరారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసోజు శ్రవణ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, టిపిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ వర్రీ వెంకటేశ్వర్లు, చింతల వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ భువనగిరి పట్టణ మాజీ అధ్యక్షులు కుక్కదూపు సోమయ్య, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ సత్యనారాయణ, వివిధ పార్టీల ఎమ్మెల్యేలు, ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులు, జర్నలిస్టులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనవాత్ బిక్కు నాయక్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహరెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ కొమిరిశెట్టి నరసింహులు, ఏఎంసీ డైరెక్టర్ బద్దునాయక్, పిహెచ్ఎన్ బిస్మిల్లాబి, ఏఎన్ఎం పద్మావతి, నాయకులు భాస్కర్‌నాయక్, హరినాయక్, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలోని సీఎం, ప్రభుత్వ విఫ్ ఫోటోలకు పాలాభిషేకం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో రైతు భీమా తరహాలో కల్లుగీత కార్మికులకు బీమా వర్తింపజేసేలా కొత్త పథకం అమలు చేసినందుకుగాను గ్రామంలోని గౌడ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులు అందరూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాధపురం గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని బలరాం గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, పల్లె ప్రవీణ్ గౌడ్, కొండం రాజు గౌడ్, మిట్ట కార్తీక్ గౌడ్, భీమగాని చంద్రమౌళి గౌడ్, దూసరి బుజ్జజ్జి గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, మార్క నవీన్ గౌడ్, బబ్బురి కార్తీక్ గౌడ్, తండ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### ..ఇంటింటికి సిపిఐ ప్రచారయాత్ర

### ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఫైర్

చింతపల్లి,3మే,ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని , పాలమూరు , రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి లిఫ్టును పూర్తిచేసి దేవరకొండ నియోజక వర్గానికి సాగునీరు అందించాలని ,ఎప్రిల్ 16నుండి మే 3వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఇంటింటి సిపిఐ ప్రచారయాత్ర నిర్వహిస్తున్నది. అందులో భాగంగా బుధవారం చింతపల్లి మండలంలోని పికె మల్లేపల్లి, ఎం.మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, విరాట్‌నగర్, కుర్మేడు, గొల్లపల్లి, ఉమ్మాపురం ,తక్కల్లపల్లి, రోటిగడ్డతండా, చాకలిశేరుపల్లి, మదనాపురం, పోలేపల్లి, గోడకొండ్ల గ్రామాలు తిరుగుతూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, వ్యవసాయ కార్మికసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దిన్, చింతపల్లి సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,సహాయ కార్యదర్శులు ఆరెకంటి రాధాకృష్ణ, పల్లపు లక్ష్మయ్య, ప్రజానాట్యమండలి కళాకారుడు గణేష్, ఏఐటియుసి నాయకులు శేఖరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని నిర్మాణాలకు నోటీసులు

చండూరు,3మే,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో హైస్కూల్ ముందు అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. తక్షణమే స్థాపాల నిర్మాణ దారులు అనుమతి పత్రాలు మున్సిపల్ కార్యాలయంలో అందజేసి అనుమతులు పొందాలని, లేనిఎడల స్థాపాలను తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ ఎండి.ఖాజామీనుద్దిన్ హెచ్చరించారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

కోదాడ రూరల్, మే 3 ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పురపాలక సంఘ వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, వివిధ విభాగాధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గతంలో 20వ ర్యాంకు సాధించామని, ఈ ఏడాది 10వ లోపు ర్యాంకు సాధించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులైన వైకుంఠదామాలు, వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, రాబోవు హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుటకు కార్యాచరణ తయారు చేయుట వంటి పనులను సకాలంలో పూర్తి చేయాల్సిందిగా, సమస్యలపై త్వరగా స్పందించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, మేనేజర్ రమేష్, డీఈఈ పిచ్చయ్య టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ శశికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. యాదగిరి, అంజలి, శేఖర్, వార్డు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల వంట వార్పు

పెన్‌పహాడ్, మే 3, ప్రభాతవార్త:

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను పర్మినెంట్ చెయ్యాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద 6వ రోజు వంటవార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయియతీ కార్యదర్శుల సంఘం మండల అద్యక్షులు దరావత్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ 2019 మే 11న ప్రబుత్వం తమను నియామకం చేసి మొదట 3 సంవత్సరాలు ప్రోబెషన్ కాలాన్ని ప్రకటించి రెగ్యులర్ చేయ్యకుండా మరో సంవత్సరం కాలాన్ని పొడగించి తమకు ఇచ్చిన మాటను ప్రభుత్వం తప్పిందని ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు తాము శాంతియుతంగా సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు దివ్యబారతి, కవిత, లావణ్య, విజయ్, సతీష్, అఖిల్, రమేష్, శ్రవణ్, చంద్రశేఖర్, జానీ, జార్జి, సంజయ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

త్రిపురారం,3మే,ప్రభాతవార్త:

త్రిపురారం మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసిఉన్న భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు యాగ్నిక శ్రీమాన్ చెరుకుపల్లి కిరణ్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారి సంజయ్ త్రిపాఠి సమక్షంలో ఈ నెల 3నుండి 7వ తేదీవరకు అంగరంగ వైభవంగా ,కన్నుల పండుగగా జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం ప్రారంభ వేడుకల సందర్భంగా అభిషేకం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ,ఉత్సహ అనుజ్ఞ, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అకురార్పణం,హోమం, వైనతేయ వటాధివాసం, నివేదన తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కార్యక్రమాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా ఆకర్షణీయంగా అలంకరించడంతోపాటు , దైవదర్శనం ఉట్టిపడేలా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సంప్రదాయబద్ధంగా నిర్వాహకులు, దాతలు, భక్తుల సహకారంతో ఏర్పాట్లు చేసినట్లు



ఆలయ కార్యనిర్వహణ అధికారి సరికొండ నవీన్‌కుమార్ తెలిపారు. త్రిపురారం, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, దామరచర్ల ,తదితర మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు బ్రహ్మోత్సవాలు వీక్షించేందుకు తరలి వస్తున్నారు. దాత సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

**ఎమ్మెల్యే భగత్‌కుమర్ ప్రత్యేక పూజలు:**

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో ప్రారంభంఅవుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన పూజా కార్యక్రమాలలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ బిట్టు నర్సయ్య, నాయకులు ధూళిపాల రామచంద్రయ్య, రాయనబోయిన వెంకన్నయాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి వెంకటేశ్వర్లు, సర్పంచులు వెంకటమ్మ సైదులు, సుశీల్‌నాయక్, మాజి సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, నాయకులుపేలుపూరు రామయ్య ,కాంతరెడ్డి, సత్యనారాయణ, నరసింహారావు, పెద్దబోయిన మల్లయ్య, గుడిపాటి నాగయ్య, జానపాటి మధుయాదవ్, ఎర్రబోయిన నరసయ్య, ధనావత్ మసిరియా, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన కంటివెలుగు కార్యక్రమం

### ...కంటివెలుగు వైద్యులకు సన్మానం

త్రిపురారం,3మే,ప్రభాతవార్త:



అంధత్వ రహిత తెలంగాణ సాధనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమం బుధవారంతో ముగిసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ తెలిపారు. మండలంలోని కంపసాగర్ గ్రామంలో కార్యక్రమ ముగింపు సందర్భంగా వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య ఆధ్వర్యంలో వైద్యులను , సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని6 ఉప కేంద్రాలకు సంబంధించి 24గ్రామ పంచాయితీలో జనవరి 19నుండి మార్చి 3వరకు సిహెచ్ఓ తావునాయక్ , సూపర్వైజర్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో 2 కంటివెలుగు బృందాలు 18ఏళ్ల పైబడిన వారం దరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణి చేసినట్లు తెలిపారు. కంటి వైద్యనిపుణులు డాక్టర్ సంజయ్, ముబాసి రాజోద్దిన్‌ల పర్యవేక్షణలో 15849మందికి కంటి పరీక్షలు నిర్వహించి అందులో దగ్గరిచూపు అద్దాలు 2200మందికి,1079మందికి దగ్గర, దూరపు చూపు అద్దాలు పంపిణి చేసినట్లు తెలిపారు.877 మందికి దగ్గరచూపుకు అద్దాలు పంపిణి చేసినట్లు ,202మందికి అవసరమైన అద్దాలు వైద్యుల సూచన మేరకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు, వైద్య,ఆరోగ్య అంగన్వాడి,ఆశా కార్యకర్తల సహకారంతో విజయవంతం అయ్యిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సూపర్వైజర్ కమలమ్మ,హెచ్‌డి లలితకుమారి, ఏఎన్ఎంలు నూర్జహాన్, లీలావతి, డిఈవో కోటేశ్వర్‌రావు, గోపాల్‌రెడ్డి, ఆశాకార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## విన్నపాలు వినవలె..

### ...సమస్యలు పరిష్కరించాలని ట్విట్టర్ వేదికగా పంచాయితి కార్యదర్శుల వినతి


త్రిపురారం,3మే,ప్రభాతవార్త:



తమ ఉద్యోగ నియామక సమయంలో ప్రభుత్వం ప్రకటించిన 4ఏళ్ల ప్రొబెషనరీ పూర్తి అయినందున తమ సర్వీస్‌ను క్రమబద్దీకరించడంతో పాటు న్యాయమైన ఇతర డిమాండ్‌లను పరిష్కరించాలంటూ మండలం లోని జూనియర్ ,పొరుగు సేవల ఒప్పంద పంచాయితి కార్యదర్శుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా వారు మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులకు ట్విట్టర్ వేదికగా తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు సతీష్‌రెడ్డి, అజ్మత్‌లు మాట్లాడుతూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన సమ్మెను విజయవంతం చేసేందుకు ప్రజాస్వామ్య, శాంతియుత పద్ధతుల్లో అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగడుతున్నామన్నారు.గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ ప్రతినిధిగా కీలక పాత్ర పోషిస్తున్న తమపట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శులు హారతి, ఆదాస్ శ్రీనివాస్, పరందాములు, రాధిక, శ్యామ్‌సుందర్‌రెడ్డి, అవినాష్, ప్రసాద్, అరుణ, అనూష, జ్యోతి, వాణి, వసుంధర్, భిక్షపతి, రామయ్యా, అశోక్, భిక్షంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కోదాడ టౌన్, మే 3 ప్రభాతవార్త



పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన డిఆర్‌డివో పిడి సుందరి కిరణ్‌కుమార్, నిర్మల శృతిల కుమార్తె ప్రవళిక – సందీప్ వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా బుధవారం బిఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, నాయకులు సుందరి జగన్, పుల్లూరు అచ్చయ్య, కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, బ ఒడ్ల ప్రశాంతి కోటయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## - సహకార సంఘాల బలోపేతంతోనే వ్యవసాయరంగం అభివృద్ధి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 3 ప్రభాతవార్త*

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత ్వం పెద్దపీట వేస్తుందని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని వేపలసింగారం గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం నూతన గోడౌన్‌ను ప్రారంభోత్స వకార ్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగుల మందులు అందజేయడమే గాక రైతు లు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూపాయల బ డ్జ ెట్ కేటాయిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో నేడు సహకార సంఘాలు అండగా నిలుస్తున్నా యనా ్నరు.



సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదనంతరం లబ్దిదారులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఊరె రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ శిరీష కొండారెడ్డి, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సొసైటి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. మే 3ః*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఅర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ 11వ వార్డులో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ధనిక కులమతాల తేడా లేకుండా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం రాష్ట్రానికే కాదు భారతదేశానికి గొప్ప నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ అలోచన రాష్ట్ర అభివృద్ధి , ప్రజల సంక్షేమం కొరకే ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనరన కందిమళ్ల వీరారెడ్డి, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, అన్నెపాక శ్రీనివాస్, చెన్నుపాటి డొనిమిక్, వడ్డే సతీష్‌రెడ్డి, ముజ్జ శ్రీహరి, కోటపాటి మధుబాబు, గంగాభవాని, రోజారెడ్డి, నురుగు నారాయణ, మాధవరం



నరేందర్‌రావు, కోట శ్రీనివాస్‌చౌదరి, ముజ్జ నారాయణరావు, జంపాల దుర్గారావు, జహీరుద్దీన్, రమేష్, మల్లీఖార్జున్‌గౌడ్, చందు, వెంకటాచారి, మల్లేష్, సుబ్బు, సైదులు, రాము, గోపినాయక్, కంటి వెలుగు డాక్టర్లు, అశా వర్కర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 3 ప్రభాతవార్త*

మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో పులిచింతల ప్రాజెక్ట్ రివ్యూ మీటింగ్‌తోపాటు పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వెంకటరావు,ఎమ్మెల్యే సైదిరెడ్డి పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పులిచింతల నిర్వాసితుల ఇబ ్బందులపై జిల్లా కలెక్టర్ సమక్షంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం దానిద్వారా అక ్కడ ప్రజలకు ఎదురవుతున్న ఇబ ్బందులను ప్రభుత ్వం దృష్టికి తీసుకు వెళ్లడం, రెండు రాష్ట్రాలు కూర్చున్నపుడు ఈ సమస్యలపై ఆంధ్ర రాష్ట ్రానికి తెలియజేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. తదుపరి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే పులిచింతల నిర్వాసితులకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ సెంటర్లు కూడా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పులిచింతల నిర్వాసిత మార్క్ కంటే ఇంకా ఇపుడు స్టోరేజీ పెరగడంతో కొందరి భూమి కూడా నీట మునుగుతుండటంతో ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టి ్టకి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో



జరుగుతున్న అభివృద్ధిపై ఈ రివ్యూమీటింగ్‌లో చర్చించడం జరిగింది. అధికారుల పని తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, పలుశాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 64వ వార్షికోత్సవం

*నేరేడుచర్లటౌన్ మే 3 ప్రభాతవార్త*

అఖిల భారత యువజన సమాఖ్య 64వ వార్షికోత్సవాని ్న నేరేడుచర్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను జెండా ఆవిష్కరించి అనంతరంమాట్లాడుతూ దేశ సమైక్యతకు, సమగ్రతకు యువత అంకితం కావాలని, ఎన్‌డిఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన దేశం అస్తవ్యస్తం అయిందని ప్రపంచంలోనే ఎక్కువ జనాభా కలిగిన భారతదేశంలో మా నవ వనరులను వినియోగించుకోకపోవడం వలన ఆకలి,



అసమానతలలో భారతదేశం 107వ స్థానంలో ఉందని వి మర్శించారు. ఈ కార్య క్రమంలో షేక్ మదార్, కాగితాల శేఖర్, బ్రహ్మం, లింగాచారి, సిద్దోజు ఉపేందర్, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అరోగ్య భద్రతకు భరోసా సీఎంఅర్ఎఫ్ః ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త. మే 3ః*



పేద ప్రజల అరోగ్య భద్రతకు సీఎంఅర్ఎఫ్ భరోసాగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు 7,33,500 రూపాయల విలువల గల సీఎంఅర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సీఎంఅర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ్, అధికారి ప్రతినిధి సింగం ప్రవీణ్, చంద్రమౌళి, సర్పంచ్‌లు చాడ చక్రవర్తి, రామచంద్రం, యాదగిరిరెడ్డి, పద్మా, వెంకటేశ్వర్లు, వాకిడి చక్రవర్తి, భాషపాక యాదయ్య, పుట్టపాక వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎమ్‌వోకు ట్విట్టర్ ద్వారా పంచాయతీ కార్యదర్శుల వినతి

*హాలియా, ప్రభాతవార్త, మే 3ః*



అనుముల మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె బుధవారం 6వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా తెలంగాణ సీఎమ్‌వోకు, మంత్రివర్యులకు జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏకైక న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం గురించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ట్విట్టర్ ద్వారా కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పి.వెంకన్న, రియాజ్, లక్ష్మినారాయణ, గోవర్ధన్, గిరి, రాము, జాన్, శ్రీనివాస్, మధు, సంతోష్, సుహాసిని, సునిత, మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలిః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త, మే 3ః*



నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అర్‌డబ్ల్యుఎస్ అధికారులకు తెలియజేశారు. బుధవారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్‌డబ్ల్యుఎస్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా సమస్య ఉన్న గ్రామాలలో వేసవి కాలం రావడంతో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అదే విధంగా వేసవి కాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఏమైనా చిన్నచిన్న పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, కోఅప్షన్ మెంబర్‌న చాపల సైదులు, అర్‌డబ్ల్యుఎస్ డీఈఈ మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

నేరేడుచర్లరూరల్ మే 3 ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం దావారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన చెరువు సంఘం సభ్యులకు నియామకపత్రాన్ని అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరంకృషి చేస్తానని, చేపపిల్లల పంపిణీతోపాటు అవసరమైన రుణాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను నూతన కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు,



నూతనంగా ఎన్నికైన మత్స్యపారిశ్రామిక చైర్మన్ మెరుగు రామయ్య, ప్రధాన కార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షులు జానకిరాములు, సహాయ కార్యదర్శి రాములు, కోశాధికారి సంజీవ, కృష్ణయ్య, నర్సయ్య, విజయ్, వినయ్, విష్ణు, వెంకటేశ్వర్లు, నాగరాజు, చంద్రయ్య, సైదులు, నేరేడుచర్ల మత్స్యపారి శ్రామిక చైర్మన్ పేరబోయిన వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, సుదర్శన్, ఆకుల జగతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో కూలీల సంఖ్య పెంచాలి

నేరేడుచర్లరూరల్ మే 3 ప్రభాతవార్త



ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని ఎండివో శంకరయ్య సూచించారు. ఆయన బుధవారం మండలంలోని వైకుంఠాపురం గ్రామపంచాయితీ పరిధిలో జానల్‌దిన్న గ్రామంలో ఉపాధి హామీ పనులను, మస్టర్లను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ కూలీల సమోదును పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. ఈకార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా లయన్స్‌క్లబ్ సేవలు

నేరేడుచర్లటౌన్ మే 3 ప్రభాతవార్త

సమాజంలో అట్టడుగు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం అన్ని వర్గాలలోని నిరుపేదలకు ప్రపంచవ్యాప్తంగా 214 దేశాలలో లయన్స్‌క్లబ్ సేవలందిస్తుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెంచికల్‌దిన్న గ్రామంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణకేంద్రాన్ని సందర్శించి నేరేడుచర్లలో పర్యావరణహితమైన జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేసి నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు, అనాథ వృద్ధ మహిళలకు బియ్యం, సరుకులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. నిరుపేదలకు సహాయం అందించడం ప్రతి ఒక్కరికి సంతృప్తినిచ్చే అంశమని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ అవార్డ్ పొందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డిని, సభ్యులను అభినందించారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన దానిలో ఎంతో కొంత ఖర్చుపెట్టి సేవలందించాలన్నారు. ప్రతి ఒక్కరు సంతృప్తినిచ్చే లయన్స్ క్లబ్‌లో సభ్యులుగా చేరి సేవలందించాలని కోరారు. ఉత్తమ సేవలందిస్తున్న నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. అనంతరం నూతనంగా క్లబ్‌లో చేరినవారికి సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు జిల్లా దశరధ, జోన్ చైర్మన్ బట్టు



మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారిజిలకర రామస్వామి, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండశ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాసరావు, రాచకొండఅంజయ్య, బాలెన సైదులు, బాణావత్ సైదులు, శ్రీనివాసరావు, సుంకరి క్రాంతికుమార్, గంట రంగారెడ్డి, గుండారామ్మూర్తి, చిత్తలూరి పెదసైదులు, మల్లెంపల్లి గురవయ్య, కీత కనకయ్య, చిత్రం విశ్వనాథ్, శ్రీధర్, పావయ్య, దీప్లా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కార్యదర్శులనుక్రమబద్ధీకరించాలి

మేళ్ళచెరువు మే 3 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వట్టెపు సైదులు, గుండు సైదులు, నాగేంద్రబాబు, రామకృష్ణ, పవన్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, రషీద్‌గురవారెడ్డి, రవీందర్‌తోపాటు అన్ని గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

నేరేడుచర్లరూరల్ మే 3 ప్రభాతవార్త


నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్టను అత్యంత వైభవంగా వేదమంత్రాలతో ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు విగ్రహ ప్రతిష్టలో పాల్గొనగా వేదపండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు ఇరువంటి వెంకటరమణశాస్త్రి, ఇరువంటి సత్యనారాయణశర్మ, ఇరువంటి శ్రీపాదశర్మ, అన్నంభట్ల కిశోర్‌శర్మ, గ్రామపురోహితుడు ఇరువంటి మధుసూదన్‌శర్మలు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి



ఎల్లబోయిన లింగయ్య, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, గ్రామసర్పంచ్ పాపులు, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి మండల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బారినపడిన పేద ప్రజలకు అండగా సిఎంఆర్ఎఫ్

గుర్రంపోడ్, మే 03, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 7,33,500 విలువగల చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్, ఎంపిటిసి చంద్రమౌళి, సర్పంచులు చాడచక్రవర్తి,పోలే రామచంద్రం, కేసాని యాదగిరి రెడ్డి, పద్మా వెంకటేశ్వర్లు, మండల నాయకులు భాషపాక యాదయ్య, వాకిటి చక్రవర్తి, పుట్టపాక, వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్లటౌన్ మే 3 ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరాలను సందర్శించి మద్దతు ప్రకటించిన సందర్భంగా మాట్లాడుతూ వివోఏలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకోసం గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోవడం లేదని, వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగం పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించేంత వరకు సిఐటియు పోరాడుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిఐటియు నాయకులు కోదాటి సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి గ్రంథాలయ అభివృద్ధికి కృషి:

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి**

*తిప్పర్తి, మే 03, ప్రభాతవార్త:*



గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలో మౌలిక వసతులు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రాంథాలయంలో టాయిలెట్స్ నిర్మాణంతో పాటు గ్రంథాలయంలో అన్ని వసతులు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

*తుంగతుర్తి 03 ప్రభాతవార్త*



సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అన్నారం గ్రామానికి చెందిన సూదిని విజయలక్ష్మి కుటుంబానికి 24 వేల రూపాయల చెక్కు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, పోలేపాక పరమేష్, పోలేపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మౌన దీక్ష

*నాగారం 03 ప్రభాతవార్త*



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మొదలుపెట్టిన సమ్మె కొనసాగుతుంది. ఆరవ రోజు మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వినూత్న పద్ధతిలో నోటికి నల్ల గుడ్డలు కట్టుకోని మౌన దీక్ష ప్రదర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ సర్వీస్ పూర్తి చేసుకున్న కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శోభన్, వీరేందర్, భవాని, శ్రీను, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నీరా కేఫ్ ప్రారంభించడం పట్ల హర్షం

*నూతనకల్ 03 ప్రభాతవార్త*



తెలుగు రాష్ట్రాల్లోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరబాద్ నగరంలో సిఎం కెసిఆర్ నీరా కేఫ్ ప్రారంభించడం పట్ల గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పాలకుల వల్ల గౌడుల జీవన విధానం దుర్భరంగా ఉండేదని రాష్ట్రం ఏర్పడిన అనంతరం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో గౌడ బంధును కూడా ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# వంట వార్పుతో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన

*తుంగతుర్తి 03 ప్రభాతవార్త*

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరుతూ గత ఆరు రోజుల నుండి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం పంచాయతీ క్యాదర్శులు వంట వార్పుతో తమ నిరసనను తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను సర్వీస్ క్రమబద్ధీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. గ్రామాభివృద్ధిలో కీలకమైన తమను ప్రభుత్వం విస్మరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ సర్వీసును క్రమబద్ధీకరించి పంచాయతీ కార్యదర్శులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు వెంకట్‌లక్ష్మి, కోశాధికారి కృష్ణ, శేఖర్, శ్రీధర్, నవీన్, జ్యోతి, నజీర్, భీమారెడ్డి, సురేష్, రమేష్, లింగ



శ్రీకాంత్, శ్వేత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కార్యదర్శులు అండ్ ఔట్ సోర్సింగ్ కార్యదర్శలు సమస్యలు పరిష్కరించాలి

*నకిరేకల్, మే 03, ప్రభాతవార్త:*

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో 6 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ గ్రామ కార్యదర్శులు అండ్ ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు స్థలి వద్దకు వచ్చి సంఘీభావం తెలుపగ వారు మీ మద్దతు కావాలని వినతిపత్రం అందజనేయగా దైద రవీందర్ మీ సమస్యల పరిష్కారానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 4 సంవత్సరాల పాటు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చాలీచాలని వేతనాలతో పని చేశారని ఇప్పటికైనా ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయాలన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాలు పని చేయాలని ఉన్న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇంకొక సంవత్సరం పెంచడం వల్ల వారి ఆదేశాల ప్రకారమైన ఇప్పటికైనా రెగ్యులర్ చేయాలి. విఓఏల వ్యవస్థ రద్దయిన తర్వాత గ్రామాల్లో పనిభారం కార్యదర్శులపై పడి ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 4వవార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్



నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, యండి యూసుఫ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, పశుపతి, నల్లగొండ మహేష్, పందిరి సతీష్, సమ్మె చేస్తున్న జూనియర్ కార్యదర్శులుబండి కిరణ్, సురేష్, కొండ ప్రవీణ్, అరుణ్, భరత్, రమేష్, శంకర్, అంజయ్య, కోటమ్మ, శ్వేత, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, మే 03, ప్రభ2ాతవార్త:*

మార్నింగ్ వాక్‌లో భాగంగా నకిరేకల్ పట్టణంలో కాలంవారి కుంటు చెరువు పై జరుగుతున్న మినీ ట్యాంక్‌బండ్ పనులను బుధవారం ఉదయం ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ మినీ ట్యాంక్‌బండ్‌కు ప్రభుత్వం రూ. 4.92 కోట్లు కేటాయించిందని తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలతో కలిసి ఉదయం 6 గంటల నుండి పాదయాత్ర చేయడం జరిగింది. అందులో భాగంగా పలు కాలనీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలను ఆప్యాయంగా



పలుకరించి ముచ్చటించారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం అని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరం చేయడం జరుగుతుందన్నారు.

## జెపిఎస్, ఓపిఎస్‌లను రెగ్యులర్ చేయాలి

*మాడ్గులపల్లి,మే 3 ప్రభాతవార్త*

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత ఆరురోజులుగా మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న జెపిఎస్, ఓపిఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలని బిఎస్‌పి మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు పుట్టల దినేష్, శ్రీనివాస్‌లు అన్నారు. జెపిఎస్, ఓపిఎస్‌లకు మద్ధతుగా బిఎస్‌పి మాడ్గులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియామక పరీక్షలో మెరిట్ సాధించి, సెలక్టయ్యి గత 4సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని, ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే కలుగజేసుకొని జెపిఎస్, ఓపిఎస్‌లను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి మండల అధ్యక్షుడు ఇంద్రపల్లి సైదులు, ఉపాధ్యక్షులు కొండ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం

*వేములపల్లి, మే 3 ప్రభాతవార్త*

అన్నదాతలను ఆదుకోవడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్పురధర్‌రెడ్డి అన్నారు. బుధవారం సల్కునూరు సహకార సంగం ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండలం భీమనపల్లి గ్రామ పంచాయితీ చర్లగూడెంలో ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా రైతులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ధాన్యాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం జరిగిందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని రైతుల కష్టాన్ని దు:ఖాన్ని తెలిసిన మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట ప ఒలాలకు పదివేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం అదజేస్తుందని, రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల తెలంగాణ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రైతు బాంధవుడు కెసిఆర్‌కే దక్కిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై కంకణం కట్టుకొని పనిచేస్తున్న ఎంఎల్ఏ



నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశాలను పాటిస్తూ రైసు మిల్లర్లు, లారీ అసోసియేషన్లతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ అందరి సమన్వయంతో కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేయడం కోసం విశేషకృషి చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సల్కునూ గ్రామ పంచాయితీ సర్పంచ్ అంకెపాక రాజు, సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్, డైరెక్టర్లు లింగయ్య, హరికృష్ణగౌడ్, పళ్ల భిక్షం, రవినాయక్‌తోపాటు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలిఎంజియు 7వ సెనేట్‌లో ఉపకులపతి

నార్కట్‌పల్లి, మే 3 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై కృషి చేయాలని ఉపకులపతి ఆచార్య చొల్లేటి గోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం నిర్వహించిన 7వ ఎకడమిక్ సెనేట్‌కు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.వచ్చే విద్యాసంవత్సరానికి గాను అమలు చేయడానికి పలు ఎంజాలను ఆయన సభ్యుల ముందు ఉంచి వాటి గురించి చర్చించడంతో పాటు విశ్వవిద్యాయలంలో అన్ని రంగాలలో కూడా అభివృద్ధి చేయడానికి సూచనలను అందజేయాలని కోరారు.కరోరనా కారణంగా పరీక్షల విధానములో చేసిన మార్పులను సవరిస్తూ పూర్వ విధానాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు.అదే విధంగా యోగా డిప్లొమా కోర్సును ప్రవేశెడుతున్నట్లు, మూల్యాంకనంలో ఇంటర్నల్ 30 శాతం, ఎక్స్‌టర్నల్ 70 శాతం గా ఉంటే విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.సిజిపిఏ గ్రేడింగ్ విధానంలో మెమోలను జారీ చేయనున్నట్లు తెలియజేశారు.పిహెశ్రీచ్‌డికి సంబంధించి నిర్ణయించిన పలు మార్పులు చేర్పులను కూడా ఆయన వివరించారు.మొత్తం 108 కోట్లకు బడ్జెట్ ప్రణాళికలు వ ంపినామని, ఇంకా కావలసిన విషయాలపై చర్చించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారెడ్డి, ఓఎస్‌డి అల్వాల రవి, పాలక మండలి సభ్యులు మరియు ఆచార్యులు గంగాధర్, బోయపల్లి కృష్ణారెడ్డి, డా॥అంజిరెడ్డి, డా॥ఆకుల రవి, డా॥ఘనశ్యాం, డా॥కోయి కోటేశ్వర్ రావు, డా॥సూర్యనారాయణ రెడ్డి, ఎన్.కిషన్, జీబి రెడ్డి, సుధాకర్ రెడ్డి, మిరియాల రమేశ్, బి.సరిత, రేఖ, మాధవి, అన్నపూర్ణ, డా॥కే.అరుణప్రియ, డా॥మద్దిలేటి, డా॥ప్రేమ్ సాగర్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులంతా పిఆర్‌టియు వైపే

నల్లగొండ టౌన్, మే 3 ప్రభాతవార్త

ఉపాధ్యాయులంతా పిఆర్‌టియు సంఘవ వైపే ఉన్నారని పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పిఆర్‌టియు టిఎస్ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం పట్టణంలోని సంఘ జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో ముఖ్యమంత్రితో చర్చించి నూతన పిఆర్‌సి కమిటీని నియమించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు హెల్త్ సీ క్మను త్వరలోనే ప్రభుత్వం ప్రకటించనుందని తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేసే విధంగా పిఆర్‌టియు సంఘం ద్వారా ఉత్తర్వులు సాధిస్తామని తెలిపారు. అన్ని యాజమాన్యాల్లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్ టియు కృషి చేస్తుం దన్నారు. పిఆర్ టియు సంఘంలో రెం డు దశాబ్దాల పాటు పద వులు అనుభవించిన వ్యక్తి సంఘానికి వెన్నుపోటు పొడిచేలా వ్యవ హరించారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం బలమైన సంఘమని, వేలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయులే అందుకు తార్కాణమన్నారు. అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులుగా తాత్కాలికంగా భాద్యతలు నిర్వహిస్తున్న డివిఎస్ ఫణికుమార్‌ను పూర్తి స్థాయి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వివిధ మండల శాఖల ఆధ్వర్యంలో నూతన జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, కాలం నారాయణరెడ్డి, మంత్రవాది శ్రవణ్‌కుమార్, ఒరుగంటి శ్రీనివాసులు, దీరావత్ నరసింహనాయక్, గానూతల వెంకట్‌రెడ్డి, గొర్రె సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మేకల జానారెడ్డి, బాలాజినాయక్,చామల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి గీతాకార్మికులు పాలాభిషేకం

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాల హాయాంలో గీతా కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదని కేసిఆర్ హాయాంలో గీతా కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే వారం రోజుల్లో రూ.5 లక్షల భీమా నగదు వారి ఖాతాలలో జమ చేసేందుకు కేసిఆర్ ప్రకటించడం పట్ల మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మోత్కూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద కేసిఆర్ చిత్రపటానికి గీతా కార్మికులు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. రైతులకు భీమా మాదిరిగా గీత కార్మికుల సంక్షేమానికి భీమా రూ.5లక్షలు ప్రకటించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాధ్, మున్సిపల్ కో.ఆప్షన్ సభ్యులు గణగాని నర్సింహా, గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, రైతు కో.ఆర్డినేటర్ దబ్బేటి రమేష్, సొసైటీ డైరెక్టర్‌లు గణగాని కృష్ణ, బైరు భిక్షం, మరాటి నర్సింహా, మొదెళ్ళ కృష్ణ,మొరిగాల రాజయ్య, ఎడ్ల చంద్రయ్య, గౌడసంఘం నాయకులు మురిగాల వెంకన్న, మురిగాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

మోత్కూరు, ప్రభాతవార్త :



పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంత గానో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ అన్నారు. బుధవారం మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన ఆలకుంట్ల ఎద్దయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును మండల పార్టీ కార్యాలయంలో అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దొండ నర్సయ్య, సర్పంచ్ వర్రె కవిత, శ్రీనివాస్, పొన్నెబోయిన మత్యగిరి, పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణం

బీబీనగర్, మే 3 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం మక్త అనంతారం ప్రాధమిక పాఠశాలలో రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీ దుర్గా ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి అభిషేక్ ధనుక(దాత) సహకారంతో, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ కోరిక మేరకు రూ. 26 లక్షలతో నిర్మించిన తరగతి గదులు, కార్యాలయ భవనాలను, టాయిలెట్స్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, రౌండ్ టేబుల్ డోనార్ అభిషేక్ ధనుక, చైర్మన్ రఫీల్ జాహిర్, ప్రాజెక్టు కన్వీనర్ విషన్, ట్రస్టు సభ్యులు టి.రమేష్‌కుమార్, టి.తేందర్ సింగ్, ముకుంద, వినిత్, ఆదర్శ్, సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రామరాజు, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశం, ఉప సర్పంచు బస్వయ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## సర్వేల్‌లో బొడ్రాయి పున ప్రతిష్టాపన వేడుకలు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, మే 3 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్టా మహోత్సవ వేడుకలు బుధవారం అట్టాహాసంగా ప్రారంభించారు. ప్రారంబోత్సవ పూజల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఎంపిటిసి ఈసం యాదయ్య, వీరమల్ల జంగయ్య, జగన్‌రెడ్డి, కట్కూరి ఆంజనేయులు, యాదయ్య, అశోక్, జగత్‌కుమార్ తదితరులున్నారు.

## ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి

నార్కట్‌పల్లి, మే 3 ప్రభాతవార్త



తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ గత 6 రోజులుగా దీక్ష చేస్తున్న మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మండల కారోబార్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.బుధవారం కార్యదర్శుల దీక్షా శిబిరానికి వచ్చి దీక్షలో కూర్చుని వారికి సంఘీభావం తెలపి మాట్లాడారు.కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, కారోబార్ల సంఘం అధ్యక్షుడు నర్సింహ్మా, ఉపాధ్యక్షురాలు సామ సునీత ,ఇతర కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్‌గా యేళ్ళ సత్తిరెడ్డి ఎన్నిక

నార్కట్‌పల్లి, మే 3 ప్రభాతవార్త



మాండ్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటి చైర్మన్‌గా రిటైర్డ్ ఎల్ఐసి డైరెక్టర్ యేళ్ళ సత్తిరెడ్డిని ఎనుకున్నారు.బుధవారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అధికారులు మరియు గ్రామస్థుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీ ప్రమాణ స్వీకారం చేయించారు, అదే విధంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహ్మాచార్యులు, గుండె భిక్షమయ్య, మేడి సుకునమ్మ, రాములు, దొండ భిక్షం, గుండు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మే 3 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో బుధవారం ఐఎన్‌టియుసి 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ స్మారక భవన్ ముందు కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానిక సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ స్మారక భవన్‌లో మేడే ఉత్సవాల భాగంగా నియోజవకర్గ ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్‌కు శ్రామిక శక్తి అవార్డు స్వీకరించిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో లగ్గోని వెంకటేశం, బోయ రామచంద్రం, శామకూర రాజయ్య, వర్కాల లక్ష్మయ్య, కందగట్ల చరణ్, మలిగె యాదగిరి, ఢిల్లీ నాగరాజురెడ్డి, మల్లేశం, లింగస్వామి, బాతరాజు నాగయ్య, అంతటి దేవేందర్, చిర్రబోయిన బాల మల్లేశం తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి :

బీబీనగర్, మే 3 ప్రభాతవార్త

జెపిఎస్, ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బీబీనగర్‌లో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్షలను ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. వెంటనే న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# మనోహరంగా సాగిన రెండవ రోజు శ్రీనృసింహస్వామి జయంతోత్సవాలు

## స్వామివారిని కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్టలో మంగళవారం నుండి గురువారం జరుగు శ్రీనృసింహ జయంతి మహోత్సవములు బుధవారం రెండవ రోజు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు అర్చకస్వాములు శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనలు అనంతరం శ్రీనృంహజయంతి మహోత్సవములలో భాగంగా ఉదయం నిత్యహవనములు, మూలమంత్రజపములు, లక్ష్మీసూక్త, శ్రీవిష్ణుసహస్ర నామపారాయణము, అభిషేకములు, నవకలశస్నపనము, శ్రీస్వామి వారి అమ్మవార్లకు లక్ష





పుష్పార్చన నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని కాళీయమర్దన శ్రీకృష్ణాలంకారము గావించి ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యాజ్ఞిక బృందం , అర్చకులు, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా ఆలయ మాఢవీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారిని ఎన్.గీత, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్య హవనములు, సామూహిక పారాయణములు, నృసింహ మూలమంత్రహవనము నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని శ్రీరామునిగా అలంకరించి హనుమంత వాహనంపై ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. -పాతగుట్ట ఆలయం నందు

శ్రీపాత లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో బుధవారం ఉదయం విశేష స్నపనం, నిత్యహవనం, నృసింహమూలమంత్రహవనం, లక్ష పుష్పార్చన నిర్వహించారు. సాయంకాలం నృసింహ మూలమంత్ర హవనముల నిర్వహింపజేశారు. -అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీస్వామి వారి జయంతి ఉత్సవములలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమంలో ఉదయం శ్రీవీరప్రతాప మారుతీ భజన మండలి గుండ్లపల్లి వారిచే భజన కార్యక్రమం, శ్రీభాగ్యలక్ష్మి మహిళా భజన మండలి యాదగిరిగుట్ట వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం మధుర ధ్వని బృందం ముంబాయి వారిచే సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించారు. అభినయ కూచిపూడి నృత్యాలయం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

# బీర్ల ఫౌండేషన్ తరపున డప్పు కళాకారులకు డప్పుల పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు గ్రామంలో హరిజన డప్పు కళాకారులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సహకారంతో డప్పులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేము బొడ్రాయి పండుగ సందర్భంగా ఆహ్వానించుటకు వెళ్లగా వారు బొడ్రాయి నాభి శిల ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమానికి రూ.1,11,116 విరాళం అందించగా, హరిజన డప్పు కళాకారులకు బొడ్రాయి పండుగ కానుకగా 36 మందికి డప్పులు అందించడం జరిగింది అన్నారు. అడిగినా అడగకున్న నేను ఉన్నా మీకు అండగా ఉంటూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సేవలు ఎంత చెప్పిన తక్కువే అని, అడగకుండానే కరోనా కష్ట సమయంలో మండల ప్రజలకు నిత్యావసర సరుకుల, వాటర్ ప్లాంట్లు, పేదరికంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహకారం, అత్యవసర సమయంలో అంబులెన్స్ సౌకర్యం, ప్రతి గ్రామానికి మంచి నీళ్ళ క్యాన్లు ఇవ్వడం జరుగుతుంది అని, అలాగే ఆత్మకూరు గ్రామపంచాయతీ ప్రకటనలకు ఊరంతా రూ.3లక్షలతో మైకు సెట్టింగ్ అందించడం ఎంతో హర్షిందగ్గ



పరిణామనం అని వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారికి మనం అందరం అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు బొబ్బల అంజిరెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, జన్నాయికోడే యుగంధర్, నాగం లక్ష్మారెడ్డి, ఎడ్ల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, ఎలిమినేటి మురళి, తొండల అనిల్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విన్నూతమైన శైలిలో నిరసన

గుండాల ప్రభాతవార్త:



నాలుగేళ్ల ప్రొవిషన్ సర్వీస్ పూర్తి చేసుకున్న తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో విన్నూతమైన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మోకాళ్లపై నిలబడి కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేయడంతోపాటు వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కారన్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి, ఎం.రాజు, ప్రియాంక, డి.రాజు, బాలలక్ష్మి, విజయ, సరిత, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



పంచాయతీ కార్మదర్శులను క్రమబద్ధీకరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని పంచాయతీ కార్యదర్శుల మండలాధ్యక్షుడు దార మహేందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిర్వహిస్తున్న సమ్మె 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిర్వధిక సమ్మెకు ఇజెపి రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మధు, సాయిలు, సందీప్‌రెడ్డి, అల్తాఫ్, లాలయ్య, గణేష్, జ్యోతి, సుప్రజ, స్వరూప, రోజా, బాలరాజు, వెంకటేష్, సోమయ్య, ఆంజనేయులు, నాగరాజు, చంద్రమౌళి, మణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజు బతుకమ్మలు నిరసన తెలిపిన కార్యదర్శులు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్ పోచంపల్లి 6వ రోజు సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, జేపీఎస్‌ను తక్షణమే రెగ్యులర్ చేయాలని, వారి యొక్క నాలుగు సంవత్సరాల సర్వీసు కాలాన్ని ముఖ్యమంత్రికు బతుకమ్మను ఆడి నిరసన తెలుపుతూ తెలియజేయడం జరిగింది. అదే విధంగా ట్విట్టర్ వేదికగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో రజిత, సుమలత, సుభాష్, రమేష్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, సుష్మ, అరుణ, సునీత, శ్రీకాంత్, శివకుమార్, పరమేష్, నరసింహ, మాధురి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవత కళ్యాణం, బోనాలు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రంలో శ్రీరేణుకా ఎల్లమ్మ కళ్యాణాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి ఎల్లమ్మ దేవతకు వందలాది మంది మహిళలు బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలను గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డిలు కోరారు.

# జిల్లాలో ఖేలో ఇండియా సెంటర్స్ ఏర్పాటు

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లాలో ఖేలో ఇండియా సెంటర్స్‌ను ఏర్పాటు చేయుటకు అర్హులైన క్రీడాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ తెలిపారు. మినిస్టరీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సూచనల ప్రకారం ఖేలో ఇండియా ప్రోగ్రాం క్రింద అర్హతలు కలిగిన పాస్ట్ చాంపియన్ అథ్లెట్, ఆర్గనైజేషన్ వారు అర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, బ్యాడ్మింటన్, సైక్లింగ్, ఫెన్సింగ్, హాకీ, జూడో, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, రెస్లింగ్, పుట్‌బాల్, ఎంఎవైఏఎస్ గుర్తించిన 53 గేమ్స్ లలోని క్రీడాకారులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారం అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్‌లో ఖేలో సెంటర్స్ గైడ్ లైన్స్ నుండి నేరుగా డౌన్ లోడ్ చేసుకొని, అర్హత కలిగిన క్రీడాకారులు సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి దరఖాస్తులను ఈనెల 8లోపు జిల్లా యువజన, క్రీడల కార్యలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, భువనగిరి నందు స్వయంగా ఇవ్వాలని జిల్లా క్రీడల అధికారి వివరించారు.

# కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



జేపీఎస్, ఓపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని గత 6 రోజులుగా కార్యదర్శులు నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. వీరిలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ పాపయ్య, పల్లెర్ల ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి, పారుపల్లి ఎంపీటీసీ సభ్యులు బండ హంసమ్మ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేశారు.

# విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని శానగొండ, మడక గ్రామంలో భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడక గ్రామంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... గ్రామాలలో ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, వారికి గ్రామ దేవతల అండదండలు ఉండాలని కోరారు. అనంతరం లంబాడితండాలో భూక్యా సేవి కుమారుని వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఎమ్మెల్యే దాసరి, ఎంపిపి రేణుకాదేవి ప్రేమ్ చంద్రరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గుంటి సునీత శ్రీనివాస్, మ్యాడగోని భాగ్యమ్మ కొమురయ్య, ఎంపిటిసిలు జీల తిరుపతి, సోముల పద్మావతి ఇంద్రారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,



సర్పంచల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, రైతు సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, ఆకుల మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గుండేటి మధు, పోతుగంటి రాజు, చిన్న స్వామి, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్‌లు రంగు శంకర్, నిరంజన్ రెడ్డి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా షూటింగ్

**-- క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

మల్యాల, ప్రభాత వార్త:
తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో బుధవారం ఓ క్రైం సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా షూటింగ్ ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. జమ్మికుంటకు చెందిన దర్శకుడు గౌతమ్ కృష్ణ, నిర్మాత సతీష్ లు అమ్మ బ్యానర్ లో నిర్మిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా ముహుర్త కార్యక్రమాన్ని కొండగట్టు అంజన్న సన్నిధిలో చేపట్టగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. అంతేకాకుండా ఈ సినిమాలో ఎమ్మెల్యే తనయుడు సుంకె దీక్షిత్ కూడా నటిస్తున్నారు. ఆయన ఏసిపి క్యారెక్టర్ లో హీరోగా, హైదరాబాద్ కి చెందిన నవ్య శ్రీనివాస్ హీరోయిన్ పాత్ర పోషించనున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుటుంబ



సభ్యులతో పాటు, సినిమా యూనిట్ సభ్యులందరితో కలిసి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్ సునీల్, మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**-- తెలంగాణ వచ్చాక సినిమా రంగానికి ప్రోత్సాహం....**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక సినిమా రంగానికి ప్రోత్సాహం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంకు చెందిన వారే కళాకారులు ఎక్కువగా ఉండేవారని, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహంతో ఎంతో మంది గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం కమెడియన్స్, హీరో, హీరోయిన్స్ తెరపైకి వస్తున్నారని, ఇటీవల బలగం వంటి చిన్న సినిమాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం నిదర్శనం అన్నారు.

## జమ్మికుంట పట్టణంలో అనునిత్యం జాతీయ జెండా మూన్నాళ్ళ ముచ్చటేనా...???

**-- సిపిఎం పార్టీ జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు**

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలో అనునిత్యం జాతీయ జెండా, నిత్య జాతీయ గీతాలాపన మూడు నాళ్ళ ముచ్చటేనా అని సిపిఎం పార్టీ జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కరీంనగర్ జిల్లా తర్వాత అతిపెద్ద వాణిజ్య కేంద్రం జమ్మికుంట అని, ఈ పట్టణానికి వివిధ జిల్లాల నుండి రోజు వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. జమ్మికుంట పట్టణంలో సిఐ ప్రశాంత్ రెడ్డి విధులు నిర్వహిస్తున్న సమయంలో పట్టుదలతో నిత్య



జనగణమనతో జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం జరిగిందన్నారు. జమ్మికుంట ప్రధాన కూడలి గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం ప్రతిరోజు జాతీయ జెండా రెపరెపలు ఆడాలని లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించారు. మున్సిపల్ కమీషనర్ చైర్మన్ పాలకవర్గంతో కలిసి హట్టహాసంగా ఆవిష్కరించారు. కానీ నేడు జాతీయ జెండా మున్నాళ్ళ ముచ్చట గానే మిగిలిపోతుంది. గత పది రోజుల నుండి జాతీయ జెండా ఏర్పాటు చేయడంలో మున్సిపల్ పాలకవర్గం కమీషనర్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని అన్నారు. ఇట్లాంటి తరుణంలో లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని మున్సిపల్ పాలకవర్గం దుర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్ల జేబులు నింపటానికైనా అని ఆయన ప్రశ్నించారు. వెంటనే మున్సిపల్ కమీషనర్ పాలకవర్గం స్పందించి తక్షణమే జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో వసతి గృహలకు శంఖుస్థాపన

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ స్వామి ఆలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం యాదవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు దాతలకు తెలుపగానే ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో దాతల సహాయంతో బుధవారం వసతి గృహలకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ... భక్తుల సౌకర్యం కోసం ఆలయ అభివృద్ధికి కొరకు దాతలు ముందుకు వచ్చి ఆలయాన్ని అభివృద్ధికి సహకరించాలని, సహకరించిన వారికి ఓదెల మల్లన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ ఈవో బి సదయ్య, ధర్మకర్తలు డాక్టర్ సతీష్, చింతం వెంకటస్వామి, మహేందర్ రెడ్డి, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, రమేష్, శ్రీనివాస్, ప్రధాన అర్చకులు వీరభద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు అందుకున్న రావులపెంటవాసి

వేములపల్లి, మే 3 ప్రభాతవార్త




వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన దొంతిరెడ్డి సుమన్‌రెడ్డి ఐబీఓ మీడియా 2023లో భాగంగా ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు పొందారు. బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి మహ్మద్ అలీ, ఎంపి రంజిత్‌రెడ్డిల చేతుల మీదుగా సుమన్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. సుమన్‌రెడ్డి గత 15 సంవత్సరాలుగా జాతీయ ఆంగ్ల దినపత్రిక ద టైమ్స్ ఆఫ్ ఇండియాలో సీనియర్ ఫోటో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు పలు అంతర్జాతీయ, జాతీయ రాష్ట్రస్థాయిలో జరిగిన ఫోటో కాంపిటేషన్లో సుమన్‌రెడ్డి ప్రముఖులు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన జంట బాంబు పేలుళ్ల సమయంలో తీసిన ఫోటోలనుగాను రాష్ట్ర ప్రభుత్వం సుమన్‌రెడ్డికి ప్రథమ బహుమతి అందజేశారు. 2016లో ఇంటర్నేషనల్ ఇమేజ్ ఆఫ్ అమెరికా వారి నుంచి ఫోటోగ్రఫీకి చెందిన గౌరవ ప్రధమైన డాక్టర్ రేటును పొందారు. అవార్డు పొందిన సుమన్‌రెడ్డిని హోంమంత్రి మహ్మద్ అలీ, ఎంపి రంజిత్ రెడ్డి అభినందించారు.

## శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సర్పంచ్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి కోరారు. మూడు రోజుల బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బుధవారం ఉదయం గణపతి పూజ, స్వస్తి వాచనం, పుణ్యావాచనం, అఖండ దీప స్థాపన, అంకురారోపణం, స్వామి వారి అలంకరణ, తీర్థ ప్రసాద వితరణ మొదలుగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు రమాకాంత్ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం

రాజాపేట ప్రభాతవార్త:
ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బజరంగ్దళ్‌ని బ్యాన్ చేస్తామని మేనిఫెస్టో పేర్కొని పీఎఫ్ఐ ఉగ్రవాద సంస్థతో భజరంగ్ దళ్‌ని పోల్చడం సరికాదని హెచ్చరిస్తూ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రానున్న రోజుల్లో భజరంగ్ దళ్ అంటే ఎంటో చూపిస్తాం అని రాజాపేట మండల శాఖ తరుపున హెచ్చరించారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
లక్ష్మీదేవిపల్లి గ్రామంలో కంటి వెలుగును ఎంపిడిఓ రవీందర్ రెడ్డితో కలిసి సర్పంచ్ కరివేద పద్మజ శ్యాంసుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరివేద సురేందర్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎంపిఓ కిరణ్, గ్రామస్తులు, అధికారులు ఏఎన్ఎమ్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం నివాసిత గ్రామస్తులకు చింతపల్లి గ్రామంలో పునరావాసం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

డిండి ఎత్తిపోతల పథకం కింద శివన్నగూడెం రిజర్వాయర్ సంబంధించి ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం నివాసిత గ్రామస్తులకు చింతపల్లి గ్రామంలో పునరావాసం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ),ఆర్డీవో, వివిధ శాఖల అధికారులతో కిష్టరాయపల్లి, రిజర్వాయర్, శివన్నగూడెం రిజర్వాయర్, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్, అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, శివన్నగూడెం, నర్సిరెడ్డిగ్రామ నిర్వాసితులకు ఆర్‌అండ్‌అర్ ప్యాకేజీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివన్నగూడెం ప్రాజెక్టు నర్సిరెడ్డి గ్రామస్తులకు చింతపల్లి గ్రామంలో భూ సేకరణ పూర్తయినందున ఆ భూములను ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అధికారులకు సూచించారు. పునరావాసం కల్పించడానికి చింతపల్లి గ్రామంలో లే అవుట్ వేసి ప్లాట్ చేయాలని అధికారులను కోరారు. ఆ ప్రాంతంలో అన్ని శాఖల అధికారులను భాగస్వాములు చేసి అన్ని మౌళిక సౌకర్యాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసేకరణ ఇరిగేషన్



రిక్విజేషన్ ఎంత ఇచ్చారు. ఇప్పటి వరకు జరిగిన ప్రగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పనులు జరిగిన దానికి ఎంత నష్టపరిహారం చెల్లించారు. ఇంకా ఎంత మొత్తం చెల్లించాల్సి ఉంది అనే విషయాలపై చర్చించడం జరిగింది. భూసేకరణ పూర్తి అయిన దగ్గర వెంటనే పనులు జరిగేలా ఆర్డీవోలు తహశీల్దార్లను సమన్వయం చేసి పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ (రెవిన్యూ)భాస్కర్‌రావు, భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ ఎల్.ఏ.ఆర్ అండ్ ఆర్ యూనిట్1 రోహిత్‌సింగ్, ఆర్‌డిఓలు జయచంద్రారెడ్డి (నల్లగొండ), గోపిరామ్‌నాయక్ (దేవరకొండ), ఇరిగేషన్,ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి ఇంజనీర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలించిన సివిల్ జడ్జి



నిడమనూరు, మే 3 ప్రభాతవార్త

నిడమనూరు మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ఇటీవల నిర్మాణ పనులను ప్రారంభించారు. బుధవారం జూనియర్ సివిల్ జడ్జి స్వప్న కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. కోర్టు భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, బొల్లం శ్రీను, పొదిల్ల శ్రీను, వినోద్, వెంకటేశ్వరరావు, నాగరాజు, మట్టయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక సంక్షేమ భీమా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బీఆర్‌ఎస్‌కేవి తుంగతుర్తి నియోజవకర్గ ఇంచార్జ్ గౌడిచల సత్యనారాయణగౌడ్ అన్నారు. బుధవారం మోత్కూరు పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ .. గీతా కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్సను తానే ఉచితంగా అందజేస్తున్నానని, డ్రైవర్ కుటుంబాలకు డ్రైవర్ ప్రమాదభీమా రూ.5లక్షలను ప్రభుత్వం అందించి వారిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కుమారస్వామి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కేవీ పట్టణ అధ్యక్షుడిగా జంగ సతీష్, ప్రధాన కార్యదర్శిగా సీ.హెచ్.ఆనంద్, ఉపాధ్యక్షుడిగా కూరెళ్ళ నాగరాజు, భవన నిర్మాణ పట్టణ అధ్యక్షుడిగా బందెల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ళ చిన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూరెళ్ల సైదులు, రమేష్, అశోక్, నాగేష్, గణేష్, యాకమ్మ, పర్వతమ్మపాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన కేసీఆర్

## రెండుపడకల ఇండ్లలో సామూహిక గృహప్రవేశాలు

### సహకరించిన జడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి , మే 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదవారికి సొంత ఇంటిని కలను నెరవేర్చే డబల్ బెడ్‌రూం ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి 880 ఇండ్ల మంజూరు కాగా అందులో నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో 80 ఇండ్లకు గాను 64 ఇండ్లు పూర్తి చేసి ఏర్పాటు చేసిన 2 బిహెజ్‌కే కేసీఆర్ కాలనీని బుధవారం నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి ప్రారంభించి లబ్దిదారులతో సామూహిక గృహప్రవేశాలు చేయిం చా రు.కార్యక్ర ˘మాన్ని అమలు చేయడం కోసం తన స్వంత నిధులతో 2 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన జడ్పీ చైర్మన్ తన తల్లిదండ్రులు కీ.శే బండ చంద్రారెడ్డి-పిచ్చమ్మల జ్ఞాపకార్థం విరాళంగా ఇచ్చి ఇండ్ల నిర్మాణాలను స్వయంగా పర్యవేక్షించి పథకం అమలుకు ఎంతో సహకరించి లబ్దిదారులకు పంపిణీ చేశారు.కోటి యాభై లక్షల విలువ గల భూమిని ప్రజలకోసం విరాళంగా ఇచ్చిన జడ్పీ చైర్మన్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు.మొత్తం 64 ఇండ్లకు డ్రా పద్దతిద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి వారికి పట్టాలను అందజే శారు .అస ంపూర్తిగా ఉన్న మిగతా ఇండ్ల నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వారు అ న్నారు. దాతలు ఎవరైనా స్థలాన్ని విరాళంగా ఇస్తే ఇండ్ల నిర్మాణం చేయిస్తామని, కాకున్నా తమ సొంత





ఇంటి కలను పూర్తి చేసుకోవాలన్న నిరుపేదలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం త్వరలో 3 లక్షల రూపాయల సహకారాన్ని అందజేయనుందని వారు అన్నారు. పేదలకు అండగా ఉండే కేసీఆర్‌కు ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ , రైతు బంధు మండల అధ్యక్షుడు యానాల అశక్షక్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, ఎంపిటిసి కనుకు అంజయ్య,

# ఆద్యంతం ఆధ్యాత్మిక పారవశ్యం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆలయ సన్నిధిలో నృసింహ జయంతి సందర్భంగా తొలిసారి 24 గంటల పాటు అఖండ హరినామ సంగీత సంకీర్తన గానం అద్భుతంగా జరిగింది. తిరుపతి అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకర స్వామి ప్రేరణతో వందల సంఖ్యలో పాల్గొన్న తెలంగాణ జానపద వృత్తికళాకారుల నృసింహ నామ సంకీర్తనా స్వర తరంగాలతో యాదాద్రి ప్రతిధ్వనించింది. యాదాద్రి సత్యనారాయణ వ్రత మంటపంలో బుధవారం ఉదయం 11 గంటలకు మొదలైన భగవన్నామ అఖండ గానం నృసింహ జయంతి రోజైన గురువారం ఉదయం 10 గంటల వరకు అత్యంత భక్తి పారవశ్యంతో కొనసాగింది. యాదాద్రి ఆలయ కార్యనిర్వహణాధికారి గీత జ్యోతి ప్రజ్వలన చేయడంతో ప్రారంభమైన ఈ వినూత్న ఆధ్యాత్మిక కార్యక్రమంలో తెలంగాణ వివిధ జిల్లాల నుంచి వచ్చిన దాదాపు పదిహేను వందల మందికిపైగా జానపద భజన కళాకారులు పాల్గొన్నారు. నియమిత సంఖ్యలో జానపద భక్తులు బృందలుగా ఏర్పడి, విడతల వారీగా 24 గంటలపాటు అఖండంగా చేసిన నృసింహ సంకీర్తనా గానం భక్తులను సమ్మోహనపరిచింది. తిరుమల తరహాలో యాదాద్రీశుని సన్నిధిలో తొలిసారి అఖండ భగవన్నామ సంకీర్తన చేసే అవకాశం తమ బృందాలకు దక్కడం సుకృతంగా భావిస్తున్నామని విజయశంకర స్వామి అన్నారు. భగవంతుడి అనుగ్రహాన్ని పొందడానికి నవవిధ భక్తిమార్గాలలో నామ సంకీర్తనం అనేది అత్యంత ప్రధానమైనది, అందరికీ అనువైన సులభోపాయమని తెలిపారు. ఈ అఖండ నృసింహ సంకీర్తన అత్యతంత విలక్షణమైన అధ్యాత్మిక కార్యక్రమం అని ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ నల్లంధిగళ్ లక్ష్మి నరసింహాచార్యులు, బీర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మినరసింహాచార్యులు, ఆశీ:పూర్వక అభినందనలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈఓ కృష్ణ, ఎఈఓ శ్రవణ్‌లు ఈ నాదనీరాజన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. యాదాద్రి బుచ్చిదాసు ఆశ్రమ అధిపతి శివానందస్వామి, జానపద వృత్తి కళాకారుల సంగం గౌరవాధ్యక్షులు కళాబంధు డాక్టర్ అనూహ్యారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరి భాస్కర్, సంఘం అధ్యక్షుడు వినోద్, చినుకు కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు మూర్తి, జైభారత్ తరపున వెంకన్న, భక్త రామదాసు ముని మనవడు కంచర్ల శ్రీనివాస్, బ్రహ్మాణ శ్రీనాధుని తరం వారసులు కావూరి శ్రీనివాసశర్మ, అన్నదాన సత్రం సీతారామయ్య తదితరులు ఈ విశిష్ట అధ్యాత్మిక కార్యక్రమం ఆసాంతం ఉండి నిర్వహించారు.



# అస్తవ్యస్తంగా ఉన్న కరెంటు పోల్లను సరిచేయండి

నార్కట్‌పల్లి, మే 3 ప్రభాతవార్త

తమ గ్రామంలో వ్యవాయ బావి వద్ద అస్తవ్యస్తంగా ఉన్న కరెంటు పోల్లను, తీగలను సరిచేయాలంటూ విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించుకున్నారు గ్రామస్తులు. మండలంలోని జువ్విగూడెం గ్రామంలో శాపల్లి రోడ్డు వద్ద ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్ళే లైనును మెయిన్ లైన్‌గా మార్చి తమ పొలం పై నుండి వెళ్ళే పోల్‌పై నుండి లైన్ లాగడం వల్ల తమకు దున్నకాల సమయంలో తీవ్రిబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ వైర్లు చాల కిందకు ఉండడంతో నిత్యం ప్రాణభయంతో వ్యవసాయ పనులు చేసుకుంటున్నామని , అధికారులు వెంటనే వాటిని సరి చేయాలని వారు కోరారు. 2020 నుండి అధికారుల దృష్టికి తీసుకువస్తున్నఆ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, వరి కోతల వమయంలో కరెంటు సరఫరాను నిలిపి మరీ చేయవలసివస్తుందని, ఇప్పటికైనా అధికారులు తమ వినతిని మన్నించి మళ్ళీ దున్నకాలు మొదలైనందున తీగలను సరి చేయాలని రైతులు కోరారు.



# గ్రామీణ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు

మర్రిగూడ, మే 3 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేసే అధికారులకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అధికారులంతా క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో గుండెనొప్పి వచ్చిన తరువాత సిపిఆర్ చేసే పద్ధతి మీద అవగాహన కల్పించారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న మండల సర్వసభ్య సమావేశంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు సమయపాలన పాటించాలన్నారు. అంతే కాకుండా గత సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై తీర్మానాలను బేఖాతరు చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే ఎవరైనా కఠిన చర్యలకు గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీవో ఝాన్సీ, ఏవో స్పందన, ఏంఈవో గురువారావు, ఏపీఎం వెంకటేశం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏఈ కృష్ణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జూనియర్ పంచాయితీ సెక్రటరీలను క్రమబద్ధీకరించాలి

తిప్పర్తి, మే 03, (ప్రభాతవార్త)

తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే క్రమబద్ధీకరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ సెక్రటరీలకు ఐద్వా ఆధ్వర్యంలో మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ సెక్రటరీల యొక్క సకల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటూ వారి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని వారన్నారు. ముగిసిన ప్రొబిషన్ పీరియడ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రాథమిక అవసరాలు తీరని రూ. 15వేల రూపాలయ జీతాలతో 60/70 కిలోమీటర్లు ప్రయాణం చేసి వారి విధులు నిర్వహిస్తున్నా రెగ్యులరైజ్ చేయడంలో ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తుందన్నారు. మొదటగా మూడేళ్ళ ప్రొబిషన్ పీరియడ్ అని తర్వాత ముఖ్యమంత్రి మరో సంవత్సరకాలం పెంచి మొత్తం నాలుగు సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత కూడా క్రమబద్ధీకరణలో తాత్సారం చేయడం చూస్తుంటే ఇది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదని స్పష్టమవుతుందన్నారు. ఈజీతభత్యాలు కూడా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా ఇస్తున్నారని 9000 మంది పంచాయితీ సెక్రటరీల క్రమబద్ధీకరణ డిమాండ్ న్యాయబద్ధమైనదన్నారు. 6రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిని చర్చలకు పిలువకపోవడం నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. తక్షణమే చర్చలకు పిలిచి వారు పెట్టిన న్యాయమైన డిమాండ్ల అన్నింటిని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు జంజరాల ఉమా పంచాయితీ సెక్రటరీలు రేణుక, భవిత, నర్మద, రాధ, మహేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలను తమకు తెలపండి

నార్కట్‌పల్లి, మే 3 ప్రభాతవార్త

మండలంలో ఎక్కడైనా రైతులు ఏ విధమైన భూమి సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించాలని పారాలీగల్ వాలంటీర్లు మండల వ్యవసాయ అధికారి వై. గిరిప్రసాద్‌కు తెలిపారు. జిల్లా కోర్టు ఆదేశానుసారం మండల రైతుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు గాను వారికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పారాలీగల్ వాలంటీర్లు షబ్బీర్ హుస్సేన్, అద్దంకి శ్రీశైల చారి, పులిజాల రమేశ్, అరుణ జ్యోతిపాల్గొన్నారు.



# సొంత ఇంటి కలను సాకారం చేసినందుకు కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి, మే 3 ప్రభాతవార్త

తెలంగాణ ఆదర్శ ప్రభుత్వం ప్రతీ పేదవారికి సొంత ఇల్లు ఉండాలని ప్రవేశ పెట్టిన రెండుపడకల గదుల ఇండ్ల పథకాన్ని తమ గ్రామంలో అమలు చేయ్యడానికి వీలుగా భూమిని కొని విరాళంగా ఇచ్చిన ఉద్యమ నాయకుడు నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డికి మండలంలోని నక్కలపల్లి గ్రామ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భూదానం తోపాటు ఇండ్ల నిర్మాణం కూడా పూర్తి చేయడానికి కృషి చేసి ఘనంగా సామూహిక గృహప్రవేశాలకు అవకాశం కల్పించినందుకు బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్ ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

అర్వపల్లి 03 ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన మచ్చ సైదులు గేదె ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా కరెంట్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. దీని విలువ రూ.50 వేలు ఉంటుందని తెలిపారు.

# హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ టీషర్టుల ఆవిష్కరణ

వేములపల్లి, మే 3 ప్రభాతవార్త



వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఈనెల 14వ తేదీన నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సవకమిటీ సభ్యులకు అందించే టీషర్టులను బుధవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పిండి సతీష్ రెడ్డి, శీలం లింగస్వామి, ఒరుగంటి రమేష్, శీలం ప్రసాద్, శీలం సతీష్, శీలం రమేష్, ఉత్తర్ల నరేష్, ముక్క సతీష్, బరిగల నరేష్, నల్లమేకల నవీన్, ధరణికోట నాగరాజు, పిట్టల జానీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పనులను త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్, మే 3 ప్రభాతవార్త



నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఎల్లమ్మ గుడి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మనోరమ హోటల్ ప్రాంతంలో పనులను కూడా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ అశోక్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు రూ. 5 లక్షలు విరాళం

మర్రిగూడ, మే 3 ప్రభాతవార్త



మండలంలోని ఇందుర్తి మేటిచందాపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కోసం కుంభం సత్యనారాయణరెడ్డి, పద్మమ్మ కుమారుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి రూ. 5 లక్షలను విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఇందుర్తి మేటిచందాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, జంగిలి రవి, ఊరుపక్క నగేష్, అయితగోని అశోక్, యాదగిరి, లింగస్వామి, అబ్బయ్య, రాములు, శ్రీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.